ప్రజాశక్తి

శుక్రవారం 18 అక్టోబర్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

అధికారం అండతో
బెధరగొడుతున్నారు.!

- మార్కాపురంలో మద్యం వ్యాపారుల సిండికేట్..
- బాటిల్ రూ.180కి విక్రయం
- అధిక ధరలపై మందుబాబుల ఆగ్రహం..



మార్కాపురంలోని ఓ మద్యం షాపు

ప్రజాశక్తి-మార్కాపురం

అధికారపార్టీ నేతల అనుచరులైన ప్రైవేటు మద్యం వ్యాపారులంతా సిండికేట్ అవుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. రూ.150 ధరే చాలా ఎక్కువని ప్రభుత్వం రూ.99కి నాణ్యమైన మద్యం సరఫరా చేస్తామని టెండర్లు పిలిచింది. టెండర్లు పూర్తయ్యాక నాణ్యమైన మద్యం లేకపోగా పాత మద్యం బాటిల్‌నే రూ.150కి మరో రూ.30 అదనంగా పెంచి.. రూ.180కి వ్యాపారులు విక్రయిస్తున్నారు. అధిక ధరల పట్టల మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మార్కాపురం మున్సిపాలిటీలో నాలుగు మద్యం దుకాణాలున్నాయి. వాటన్నింటినీ లాటరీ పద్ధతిలో కూటమి పార్టీల అనుచరుల సొంతమయ్యాయి. ఈ వ్యాపారంలో అధికార పార్టీ నేతలకు వాటాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అధికారం మాదే... అధికారులంతా తాము చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందేనని హుకుం జారీ చేసినట్లు ▶ 2లో

ఇసుక ఇక్కట్లు ఇంకెన్నాళ్లు.?

- కృష్ణానదికి వరదతో రీచ్‌ల ద్వారా ఇసుక తరలింపులో జాప్యం
- పట్టా భూముల్లో ఇసుకతీతకు వచ్చింది ఒక దరఖాస్తే..



ఇసుక రేవులను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు ఈ నెల 16 నుంచి ఉచిత ఇసుక విధానంలో జిల్లాలో రెండు ఇసుక రేవుల నుంచి ఇసుక తవ్వకాలు జరిపి ప్రజలకు అందించాలని జిల్లా అధికారులు ముందుగా నిర్ణయించారు. ఈ మేరకు కృష్ణా నది పరివాహక ప్రాంతమైన జువ్వలపాలెం, గాజుర్లంక ఇసుక రేవుల వద్ద 1.50 లక్షల టన్నుల ఇసుక లభ్యత ఉన్నట్లు గుర్తించారు. ఒక్కొక్క రేవు నుంచి 74 వేల టన్నులకు పైగా ఇసుక లభిస్తుందని అంచనాలు వేశారు. ఈ తరువాత మరో మూడు ఇసుక రేవులను అందుబాటులోకి తేవాలని భావించారు. ఈ మేరకు జిల్లాలోని రేవుల నుంచి ఇసుక తవ్వడానికి టెండర్ల ద్వారా ఏజెన్సీలను పిలిచారు. తులసి కన్‌స్ట్రక్షన్స్ సంస్థ టెండర్ ద్వారా ఇసుక తవ్వకాల ఏజెన్సీని దక్కించుకున్నట్లు తెలిసింది. రెండు రేవుల్లో ఇసుక తవ్వకాల కోసం పది టెండర్లు రాగా టన్ను ఇసుకకు ప్రభుత్వానికి రూ.115 చెల్లించేలా సదరు సంస్థ టెండర్ వేసి ఏజెన్సీని దక్కించుకున్నట్లు చెబుతున్నారు. గత బుధవారం నుంచి రేవుల ద్వారా ఇసుకను తీసి ఒడ్డుకు చేర్చాల్సి ఉంది. కానీ జిల్లాతో పాటు కృష్ణానదికి ఎగువ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు నీరు విడుదల చేశారు. దీంతో పాటు ఎగువన శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు మరోసారి పూర్తిస్థాయిలో నిండనున్నాయి. సదరు రెండు జలాశయాల నుంచి దిగువకు నీటి విడుదల జరగనుంది. ఈ కారణంగా ఇప్పటికే ఎగువనుంచి వస్తున్న వరదనీటితో జిల్లాలో ఇసుక తీయాల్సి ఉన్న జువ్వలపాలెం, గాజుర్లంక ఇసుక రేవులు నీటితో నిండిపోయాయి. ఇక ఇప్పట్లో ఆ రేవుల నుంచి ఇసుక తీయడం కుదిరే పని కాదని స్పష్టమయింది.

జిల్లాలో మరెక్కడ కూడా ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణ రంగం గడ్డు పరిస్థితిని ఎదుర్కోంటోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక జిల్లాలో అప్పటికి అందుబాటులో ఉన్న 73 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను ఆరు స్టాక్ పాయింట్ల ద్వారా అమ్మకాలు జరిపింది. సదరు ఇసుక ఆగస్టు నెలలో అయిపోయింది. అప్పటి నుంచి జిల్లాలో ఎక్కడా ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణ రంగం ఇక్కట్లలో పడిపోయింది. ఇసుకతో పాటు ▶ 2లో



పల్లె పండుగ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంచాయతీల బలోపేతమే లక్ష్యం

8లో ▲



జిజిహెచ్‌లో తనిఖీ చేస్తున్న కలెక్టర్ అన్సారియా, మంత్రి స్వామి

ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత

- జిజిహెచ్‌లో మంత్రి స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ

8లో ▲

వీడిన వాన 'గండం'

- తీరం దాటడంతో ఊపిరి పీల్చుకున్న జనం
- క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్ తమీమ్‌అన్సారియా
- యంత్రాంగం అప్రమత్తతతో తప్పిన భారీ నష్టం



జమ్ములపాలెంలో కోదండరామస్వామి దేవాలయంలో నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గురువారం తెల్లవారుజామున తీరం దాటింది. దీంతో వర్షం గండం కూడా వీడిపోయింది. నాలుగు రోజులుగా విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. ఇళ్లలోనే ఎక్కువమంది ఉండిపోయారు. భారీ వర్షాలు కురిశాయి. రెండు రోజులు వర్షం ఆగకుండా కురిసింది. బుధవారం రాత్రి వరకూ వర్షం అడపాదడపా కురుస్తూనే ఉంది.



యర్రగొండపాలెంలో ఉరకలెత్తిన పత్తి పంట

అధికార యంత్రాంగం తీవ్రంగానే స్పందించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా విజయవాడ వరద ముప్పును గుణపాఠంగా తీసుకొని ఈ సారి యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మంత్రి డోలా వీరాంజనేయ స్వామి జిల్లా అధికారులతో తుపానుపై సమీక్ష నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎంతటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా కూడా ఆదేశాలకే పరిమితం కాకుండా వర్షంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించారు. యంత్రాగాన్ని అప్రమత్తం చేశారు. తుపానుపై గట్టిగానే దృష్టి సారించారు. పోలీసులూ అన్ని రహదారుల్లో వాగులు, వంకల వద్ద కాపలా ఉన్నారు. రాకపోకలపై నిఘా పెట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు. మత్స్యకారులనూ సముద్రంలోకి వెళ్లకుండా చూశారు. ఈ సారి ▶ 2లో

గుండ్లకమ్మలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి-మద్దిపాడు

గుండ్లకమ్మ నదిలో ఈత కోసం దిగి.. యువకుడు కొట్టుకుపోయిన ఘటన గురువారం జరిగింది. మద్దిపాడు మండలం, రాచవారిపాలెంలో గంగిశెట్టి బ్రహ్మానాయుడు(31) స్నేహితులతో కలిసి ఈత కోసం నదిలోకి దిగారు. ఇటీవల కురిసిన వర్షాలకు నదిలో ప్రవాహం పెరిగింది. దీంతో బ్రహ్మానాయుడు ప్రవాహంలో కొట్టుకుపోయాడు. అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. మతునికి భార్య మౌనిక, కుమారుడు సిద్ధార్థవర్మ ఉన్నారు. వర్షాల వల్ల నది ఉధతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరూ ఈత కోసం నదిలోకి దిగవద్దని అధికారులు సూచించారు.

వీడిన వాయు'గండం'

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు రోజులపాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. పిల్లలు ఇళ్ల నుంచి బయటకు రాలేదు. రహదారులపైనా నిఘా పెంచారు. దీంతో వర్షాల భారీ నష్టాలేవీ జరగలేదు. భారీ వర్షంతో లోతట్టు కాలనీలు మునిగాయి. తీర ప్రాంతమండలాల్లో అక్కడక్కడా మునక సమస్య తప్పలేదు. ఒంగోలులోనూ శివారుప్రాంతాల్లో మునక సమస్య వచ్చింది. లోతట్టు కాలనీల్లో వీధులు జలమయమయ్యాయి. డ్రైనేజీ సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. తుపానును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల జిల్లా అధికారులు నాలుగు రోజుల పాటు ఇదే పనిలో ఉన్నారు. తుపాను తీరం దాటినందున వాన గండం వీడింది. దీంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.

పంట నష్టాలు పెద్దగా లేనందున రైతులు కూడా బయటపడ్డారు.

పొంగిపొర్లుతున్న వాగులు

భారీవర్షంతో మంగలి వాగు, ఇనగలేరు, నల్లవాగులు పొంగి పొర్లాయి. టంగుటూరు అరుంధతి నగర్‌కు చెందిన పట్టా కోటేశ్వర రావుకి చెందిన పెంకుటిల్లు కూలిపోవడంతో నిరాశ్రయులయ్యారు. టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామంలోని 150 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ అనంత కోదండరామస్వామి దేవాలయంలోకి అడుగు లోతున వర్షం నీరు చేరింది. గర్భాలయంలోకి నీరు చేరడంతో వరదనీటిలోనే స్వామివారికి కైంకర్యాలు నిర్వహించారు.

నష్టపోయిన మిర్చి, పత్తి రైతులు

యర్రగొండపాలెం: భారీవర్షంతో యర్రగొండపాలెం ప్రాంతంలో రైతులు అపారంగా నష్టపోయారు. మూడు రోజులు పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి పత్తి, మిరప తోటలు ఉరకలెత్తాయి. మిరప తోటల్లో నీరు నిలువ ఉండడంతో మొక్కలన్నీ నేలమట్టమయ్యాయి. కుళ్లిపోతతున్నాయి. పత్తి తీసేందుకు సిద్ధంగా ఉన్న పొలాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి పత్తి అంతా కారిపోయి నేలమట్టమైంది. దీంతో పాటు పూత, పిందె రాలిపోయాయి. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. యర్రగొండపాలెం మండలంలోని వీరాయిపాలెం, యర్రగొండపాలెం, మురారిపల్లి గ్రామాల్లోని పత్తి, మిర్చి పొలాలు ఉరకలెత్తాయి. అదే విధంగా పుల్లలచెరువు మండలంలోని చెన్నంపల్లి, చాపలమడుగు, కుందంపల్లి గ్రామాల్లోని పత్తి తోటల్లోని పత్తి అంతా వర్షానికి నేలపాలైంది. రైతులు తీవ్రంగా నష్టపోయారు. కుందంపల్లి గ్రామానికి చెందిన పాశం వెంకటేశ్వర్లు, పాశం వెంకట నారాయణ అనే రైతులు మాట్లాడుతూ తాము పది ఎకరాల్లో పత్తి పంటను సాగు చేసినట్లు చెప్పారు. ఎకరాకు రూ. 50 వేలు చొప్పున పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం పత్తి బాగా కాపుకు వచ్చిందన్నారు. రెండు రోజుల్లో పత్తి కోత పనులు ప్రారంభిద్దామనుకునేలోపే అల్ప పీడన ప్రభావంతో వరుసగా మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురవడంతో కోతకు సిద్ధంగా ఉన్న పత్తి అంతా నేలపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి కోత తీస్తే పది ఎకరాలకు గాను వంద క్వింటాల దిగుబడి వస్తుందని ఆశ పడ్డామన్నారు. తీరా క్వింటా దిగుబడి కూడా వచ్చే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు పూత, పిందె సైతం రాలిపోయిందన్నారు. వీరాయిపాలేనికి చెందిన వెంకటేశ్వర్లు, మురారిపల్లికి చెందిన కోటయ్యలు మాట్లాడుతూ ఎకరా మిరప సాగు చేసేందుకు రూ. 70 వేలు దాకా పెట్టుబడులు పెట్టామన్నారు. కురిసిన వర్షాలకు మొక్కలన్నీ నేలమట్టమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఇసుక ఇక్కట్లు ఇంకెన్నాళ్లు.?

(మొదటిపేజీ తరువాయి)

సాధారణ అవసరాలకు ఉపయోగించే బుసక కూడా ఎక్కడా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఇసుక కావాలంటే పక్క జిల్లాలకు వెళ్ళి తెచ్చుకోవలసిన పరిస్థితులు తలెత్తాయి. ఇలా ఇసుక తెచ్చుకోవడం ప్రజలపై అధిక భారాన్ని మోపింది. ఎన్నికల్లో ఉచిత ఇసుక హామీ ఇచ్చిన ప్రభుత్వం కూడా ఇసుక సరఫరా విషయంలో ఏమి చెయ్యాలో అర్థం కాక ప్రజావ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తోంది. జిల్లాలో ఇసుక ఎక్కడా లభించని నేపథ్యంలో బాగా డిమాండ్ ఏర్పడింది. గతంలో అక్రమ ఇసుక తవ్వకాల్లో అనుభవం ఉన్న వారు అధికార పార్టీ అండగా ప్రభుత్వ భూములు, అటవీ భూములు, కాలువ గట్ల నుంచి ఇసుక అక్రమ తరలింపులకు పాల్పడుతూ వచ్చారు. సొంత అవసరాల కోసం టైరు బండ్లు, ట్రాక్టర్ల ద్వారా వాగులు, నదుల నుంచి ఇసుక తెచ్చుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఈ హామీని కూడా ఇసుక అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారు. టైరుబండ్లు అన్నింటినీ ఒకేసారి రప్పించుకొని జెసిబితో రాత్రి సమయంలో వెళ్లి అక్రమంగా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

జిల్లాలో ఇసుక ఇబ్బందులు నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు అనుమతిచ్చింది. సొంతంగా భూములున్నవారు ఎవరైనా ఇసుక తవ్వకాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రకటించారు. జిల్లాలోని రేపల్లె ప్రాంతం నుంచి 12.5 హెక్టార్లలో ఇసుక తవ్వకాల అనుమతుల కోసం ఒక్క దరఖాస్తు మాత్రమే వచ్చింది. దీనికి అనుమతి ఇస్తే 50 టన్నుల మేర ఇసుక లభ్యమవుతుంది. ఈ ప్రాంత అవసరాలకు కొంత మేర ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. జిల్లా నుంచి మరిన్ని దరఖాస్తులు వస్తే జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశంలో చర్చించి అనుమతులపై నిర్ణయం తీసుకోనున్నారు. కృష్ణా నదిలో వరద నీటి ప్రవాహం తగ్గి ఇసుక రేవులు అందుబాటులోకి వచ్చే లోపు పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వడం ద్వారా జిల్లాలో ఇసుక కొరత కొంత మేర తీరుతుందని భావిస్తున్నారు.

అధికారం అండతో బె'ధర'గొడుతున్నారు.!

(మొదటిపేజీ తరువాయి)

తెలిసింది. తాము నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయిస్తారని, అధికారులు ఎవ్వరూ కిమ్మనడానికి వీల్లేదని ఆదేశాలిచ్చారనే ప్రచారం జరుగుతోంది..! మార్కాపురంలో ప్రైవేటు మద్యం దుకాణాల్లో విక్రయాలు గురువారం సాయంత్రం నుండి మొదలయ్యాయి. కాలేజీ రోడ్డులోని మద్యం దుకాణం మినహా మిగతా దుకాణాల్లో ఆరంభం నుంచే అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇదేమిటని మద్యం ప్రియులు ప్రశ్నించగా ఇలా ప్రశ్నిస్తే మరో రూ.10 అదనంగా పెంచుతామని హెచ్చరికలు జారీ అవుతున్నాయి. మద్యం వ్యాపారులంతా సిండికేట్ కావడంతో ఏ దుకాణంలో కొనుగోలు చేసినా అధిక ధరలు చెల్లించక తప్పడం లేదు. దీంతో ఇదేమి ఖర్మరా 'బాబు' అంటూ మందుబాబులు మండిపడుతున్నారు. ఒకరిద్దరు మందు బాబులు ఎక్సైజ్ అధికారులకు అధిక ధరలపై సమాచారం ఇవ్వగా స్పందించలేదు. తాగుడుకు బానిసైన కొందరు అధిక ధరలకు తప్పనిస్థితిలో కొనుగోలు చేస్తున్నారు.

ప్రైవేటు మద్యం దుకాణంలో ఏ బ్రాండ్ కొనుగోలు చేసినా రూ.30 అదనంగా వసూలు చేస్తున్నారు. చీప్‌లిక్కర్ క్వార్టర్ బాటిల్ రూ.150 ఉండగా... దాన్ని రూ. 180కి విక్రయిస్తున్నారు. ప్రతి దుకాణంలో ఇదే జరుగుతోంది. ఏ బ్రాండ్ తీసుకున్నా అధిక ధర చెల్లించక తప్పడం లేదు. మద్యం వ్యాపారుల సిండికేట్ కావడంతో గత ప్రభుత్వంలో కంటే ఇప్పుడు మద్యం ధరలు అధికంగా ఉన్నాయని మందు బాబులు వాపోతున్నారు. నాణ్యమైన మద్యం రూ.99లకు ఇస్తామన్న సిఎం చంద్రబాబు హామీ ఏమైందని మద్యం దుకాణాల ఎదుట మందుబాబులు విమర్శిస్తుండటం గమనార్హం.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం.56/ 2022

Between:
గొడవర్తి సత్యనారాయణ, తండ్రి: వెంకట్రావు వయస్సు 49 సం.లు, డోర్ నెం.6-37, ఇర్లపాడు గ్రామము పోట్లూరు పంచాయతి, శావల్యాపురం మండలం, పల్నాడు జిల్లా. ..... పిటీషనర్

Vrs

R17: కొర్రపాటి వెంకట్రావు, తండ్రి: రామయ్య, వయస్సు 55 సం.లు, కొరపాటి వారిపాలెం గ్రామము, తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా.
R28: ధూళిపాళ్ళ సుబ్బారావు, తండ్రి: రాములు, వయస్సు 55సం.లు, తాటివారిపాలెం గ్రామము, మార్టూరు మండలము, ప్రకాశం జిల్లా.
.... రెస్పాండెంట్స్

పైన తెలిపిన ఐ.పి.లో పిటీషనరు దివాలాదారుగా ప్రకటించుకొనుటకు దాఖలు చేసివున్నారు. పైన తెలిపిన దాఖలా ది.01.11.2024న ప్రతివాదులు నోటీసు నిమిత్తం వాయిదా వేయబడియున్నది. ఇందు మూలముగా ప్రతివాదులందరికి తెలియ జేయునది ఏమనగా పైన ఉదహరించిన తారీకున ప్రతివాదులందరు పైన తెలిపిన కోర్టుకు హాజరు అయి వారి వారి అభ్యంతరములు తెలియజేసుకొన వలసినదిగా తెలియ జేయడమైనది. పైన ఉదహరించిన తారీకున ప్రతివాదులు కోర్టుకు హాజరు కాని యెడల కోర్టువారు ప్రతివాదులకు అభ్యంతరము లేదని భావించి తగు చర్యలు తీసుకొనెదరు.
వాయిదా తేది : 01.11.2024

ఇట్లు
వై.సురేష్ బాబు, కె.ఎస్.ఎం.వి.నాయుడు
వి.అమర్ బాబు, పిటీషనర్ తరపు న్యాయవాదులు
నరసరావుపేట & వినుకొండ

CHANGE OF NAME

I, **No. 16118594A: NK- YEDDU SRIRAMULU,** R/o. H.NO 7-49, Obulapuram Village, Chintalapalle Post, Komarolu mandal, Prakasam District, Andhra Pradesh - 523373, i hereby state that in my Army service records Daughter name are wrongly mentioned as **VEDDU VARSHITHA** in my Service Records. The Correct name is **YEDDU VARSHITHA,** vide affidavit shown before public notary dated 10.10.2024.

నిత్య ధూపదీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయం

బాపట్ల జిల్లా పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానము చాలా పురాతనమైన దేవస్థానము. ఈ దేవస్థానమునకు ఎటువంటి ఆదాయ వేయాలు లేవు. మరియు స్థిర చరాస్తులు కూడా ఏమీ లేవు ఆదాయము లేని గుళ్ళకు కూటమి ప్రభుత్వం వారు ధూప దీప నైవేద్యాల స్కీము కింద తీసుకుంటారని పేపర్ ప్రకటన ద్వారా తెలుసుకున్నాము. ఉప్పుటూరులో ఉన్న శ్రీగోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానమును ధూప దీప నైవేద్యాల స్కీము లో చేర్చి స్వామివారికి మరియు అర్చక స్వామి వారికి తగు జీవనోపాధి కల్పించ వలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు
ఉప్పుటూరు గ్రామ ప్రజలు

CHANGE OF NAME

I, **MAHABOOB SHARIFF** (Old Name), S/o.**AHAMADULLA SHARIFF**, resident of D.No.4-8,Balaji handlooms road,near Bhavanarushi temple, Rama krishna Puram, Chirala, Chirala mandal, Bapatla district - 523155,Andhra Pradesh , India.I have changed my name as **SHAIK MAHABOOB SHARIFF** (New name) S/o **AHAMADULLA SHARIFF,** Hence forth
I will be known as
SHAIK MAHABOOB SHARIFF will be applicable for all purposes.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు దర్శి, ప్రకాశం జిల్లా
OS No : 16/2022

Between
నార్నె శాంతకుమారి మరియు మరొకరు... వాదులు
మరియు
కాకర్ల వెంకట నరసింహారావు మరియు ఇతరులు
..... ప్రతివాదులు

నోటీసు

To
3వ ప్రతివాది
ఎనికె కృష్ణారెడ్డి, S/o ఎనికె ఆదిరెడ్డి, వయస్సు 53 సంవత్సరాలు, మల్లవరం గ్రామం, జువ్వలేరు పోస్ట్, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
4వ ప్రతివాది
వెన్నా బ్రహ్మారెడ్డి, S/o లక్ష్మిరెడ్డి వయస్సు 65 సంవత్సరాలు మల్లవరం గ్రామం, జువ్వలేరు పోస్టు,పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీ హాజరు నిమిత్తము గౌరవనీయులైన పై కోర్టు వారు అనేక పర్యాయములు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను మీకు నోటీసులు పంపిననూ మీకు జారీ కానందువలన ఈ పత్రిక ప్రకటన ద్వారా పైకోర్టు వారు మీకు నోటీసును ఆర్డర్ చేసి ఉన్నారు. కావున వాయిదా తే22-10-2024న ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని పై కోర్టు వారు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలపుకొనగలరు లేనియెడల పై కోర్టు వారిచే మీ పరోక్షమున పైనెంబర్ OS No: 16/2022 దావాను తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు //

దర్శి
తేది : 10-10-2024

ఇట్లు
C.V.రామకృష్ణారావు
నల్లపురెడ్డి సుబ్బారెడ్డి
అడ్వకేట్స్,
దర్శి, ప్రకాశం జిల్లా.

గ్రామపంచాయతీ - అల్లూరు గ్రామము
కొత్తపట్నం మండలం,ప్రకాశంజిల్లా

RC No: 03/2024 **టెండర్ ప్రకటన** **తేదీ: 18-10-2024**

కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామపంచాయతీ నందు తేది: 01-11-2024 నుండి 30-06-2025 వరకు 8 నెలల కాలమును ఈ దిగువ పనులకు నెలవారి కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు తేదీ: 24-10-2024 ఉదయం 11.00 గంటలకు సీల్డ్ టెండర్లు స్వీకరించబడును మరియు అదే రోజు సాయంత్రం 3.00 గంటలకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తి కలవారు టెండరు ధరఖాస్తుకు 500/-లు రశీదు జతపరచవలెను. ఏ కారణము చూపకనే టెండర్లు రద్దు చేయుటను మరియు వాయిదా వేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

వ.నెం	పని వివరములు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	స్వీపర్లు	8 నెలలు	7(5+2)	500
2.	ఫిట్టర్	01-11-2024 నుండి 30-06-2025 వరకు	1	500
3.	ట్యాంక్ వాచర్	01-11-2024 నుండి 30-06-2025 వరకు	2	500
4.	ట్రాక్టర్ డ్రైవర్	01-11-2024 నుండి 30-06-2025 వరకు	1	500
5.	ఇంజన్ డ్రైవర్	01-11-2024 నుండి 30-06-2025 వరకు	1	500
6.	ఎలక్ట్రిషియన్	01-11-2024 నుండి 30-06-2025 వరకు	1	500

నిబంధనలు : 1) కాంట్రాక్టు 8 నెలల కాలం వరకు 01-11-2024 నుండి 30-06-2025 వరకు అమలులో ఉంటాయి.
2) గ్రామ పంచాయితో నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3) కాంట్రాక్టు రద్దు చేయుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.
4) కాంట్రాక్టు పని సంతృప్తి లేనియెడల అతని స్థానంలో వేరొకరిని నియమించు అధికారం గ్రామపంచాయతీ వారికి కలదు.
5) పనిచేయు కాలము బట్టి వేతమును నిర్ణయించబడును
6) గ్రామ పంచాయితి బైలా ప్రకారం కార్మికులను తీసుకోబడును.
7) ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయస్సు పరిగణలోకి తీసుకోబడును.
8)పిడబ్ల్యుఎస్ సామాన్లు కొనుగోలు ఒక్కొక్క దానికి డిపాజిట్ 500
9)పిహెచ్ సామాన్లు కొనుగోలు ఒక్కొక్క దానికి డిపాజిట్ 500

షరతులు వర్తిస్తాయి.

పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ,అల్లూరు.

సర్పంచి గ్రామపంచాయతీ
గ్రామ పంచాయితీ,అల్లూరు

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ టౌన్, దుర్గ అగ్రహారం, **వందవాసి వెంకట సుబ్బారావు గారి కుమారుడు వందవాసి వెంకట సుబ్రహ్మణ్యం** గారి వలన సంజయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు అయిన **వందవాసి వెంకట సుబ్రమణ్యం గారికి** హిందూ వారసత్వ చట్టం ప్రకారం వారి పెదనాన్న అయినా **వంద వాసి కోటయ్య** గారిచే సంపాదించబడినది. ఆయన తేదీ 09-02-2017న పరమపదించినారు. వారి మరణాంతరం వారి స్థిర, చరాస్తులకు నా క్లయింటు కు మాత్రమే హిందూ వారసత్వ చట్టరీత్యా హక్కుదారుడై ఉన్నాడు. నా క్లయింటు పెదనాన్న గారైన వందవాసి కోటయ్య మరియు కోటయ్య గారి జీవిత భాగస్వామి అయిన వందవాసి అనంతమ్మ లకు ఎటువంటి సంతానము లేదు. వారి ఇరువురు మహారాజశ్రీ ఒంగోలు సబ్ కోర్టులో హెచ్.ఎం.ఓ.పి. 53/1977ను విడాకుల కొరకు పిటిషన్ దాఖలు చేసి ది:02-07-1982వ తేదీన సదరు కోర్టు ద్వారా ఇరువురు హిందూ వివాహ చట్టం ప్రకారం విడాకులు పొంది యున్నారు. పై విషయములను బహిరంగపరచకుండా మభ్యపెట్టి సదరు నా క్లయింటు వారి పెదనాన్న ద్వారా వార సత్వ రీత్యా సంక్రమించిన స్టిర, చరాసులను ప్రైవేటు వ్యక్తులకు అమ్మ జూపుచున్నారు. అవి నా క్లయింటు దృష్టికి వచ్చి ఉన్నది.

కావున ఎవరైనను నా క్లయింటు హక్కులకు భంగం వాటిల్ల పరచినచో ఎలాంటి లావాదేవీలు నా క్లయింటు ద్వారా కాకుండా మరి ఇతర వ్యక్తుల తోటి అగ్రిమెంట్స్ కానీ, ఒప్పందం చేసినచో అట్టివి చెల్లనేరవు. నా క్లయింటు హక్కులకు భంగం చేయుటకు ఎవరైనా వారికి సహకరించినచో అట్టి వారిపై నా క్లయింటు తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.
ఈ క్రింద చూపబడిన స్థిర ఆస్తులకు నా క్లయింటు మాత్రమే వారసుడు అయి ఉన్నాడు.
1. పొదిలి గ్రామంలో వాసవి కాంప్లెక్స్ లో గల షాప్ నెంబర్:180.
2.పొదిలి గ్రామంలో మెయిన్ రోడ్ లో డోర్ నెంబర్:5-165 గల షాపు (ప్రస్తుతం బట్టల షాపు).
3.పొదిలి గ్రామంలో గల అమ్మవారి శాల ఆ వీధిలో గల పాత ఇల్లు.(ప్రస్తుతం సోమిశెట్టి గురవయ్య గారు నివసిస్తున్నారు)
4.విశ్వనాథపురం జూనియర్ కాలేజీ రోడ్లో రామాలయం వీధిలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రక్కన గల ఇల్లు.(ప్రస్తుతం కొల్లా తాతయ్య గారు నివసిస్తున్నారు).

ఇట్లు
పబ్బిశెట్టి బాలచంద్ర ప్రసాదరావు,
న్యాయవాది, ఒంగోలు.
సెల్: **9394096868.**

టి-5 కాలువ నిర్మాణం జరిగేనా..?

- పరిపాలనా అనుమతులతోనే సరి

- మూడు మండలాల రైతులు ఎదురుచూపులు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, దోర్నాల ప్రాంతాల్లో సాగునీటి వనరులు లేక రైతులు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. బోర్ల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించినా ఫలితం లేదు. అప్పులు మాత్రమే మిగిలాయి. ట్యాంకర్లతో నీటిని తెప్పించి పొలాలు తడిపే దశ్యాలు ఎటుచూసినా కనిపిస్తుంటాయి.వెలుగొండ ప్రాజెక్టులో భాగంగా తీగలేరు-5 కాలువ నీళ్లు వస్తే తమ వెతలు తీరుతాయని ఏళ్ల తరబడి రైతులు ఎదురు చూస్తున్నారు. గతంలో కదలిక రావడంతో సంతోషించారు. తీగలేరు-5 కాలువ నిర్మాణానికి గతంలో జీవో నెంబర్ 1824 విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. రూ. 83.78 కోట్లు కేటాయించారు. ఇది జరిగి రెండు సంవత్సరాలు దాటినా పనులకు టెండరు ప్రక్రియ పూర్తి కాలేదు. దీంతో కాలువ నిర్మాణం సాధ్యమేనా అన్న సందేహం వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వంలోనైనా టి-5 కాలువ నిర్మాణం పూర్తి చేస్తారా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. బడ్జెట్‌లో వెలిగొండ ప్రాజెక్టుకు కేవలం రూ. 101 కోట్లు కేటాయించడం పట్ల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

తీగలేరు కాలువ ద్వారా..

తీగలేరు కాలువ ద్వారా యర్రగొండపాలెం నియోజక వర్గంలో 66,300 ఎకరాలు సాగులోకి తీసుకురావాలన్నది గతంలో పెట్టుకున్న లక్ష్యం. దీని ఆయకట్టు కింద యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల్లోని భూములను మాత్రమే చూపించడంతో పుల్లలచెరువు రైతులు ఆందోళనలు చేపట్టారు. టి-5 కాలువను



తీగలేరు కాలువ

పుల్లలచెరువులోని కొత్తచెరువు వరకూ పొడిగించాలని తద్వారా యండ్రపల్లి, కొమరోలు, పీఆర్సీ తండా, మల్లపాలెం, రాచకొండ, వెంకటరెడ్డిపల్లె, ఉమ్మడివరం, పుల్లలచెరువుతో పాటు చుట్టుపక్కగ్రామాలకు తాగు, సాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా తొలగుతాయని కోరుతూ వచ్చారు. దీంతో గత ప్రభుత్వం ఈ కాలువ నిర్మాణానికి సంకల్పించింది. టీ-5 పరిధిలో 11,500 ఎకరాల ఆయకట్టు వస్తుందని పేర్కొంది. డీపీఆర్ సిద్ధం చేసి టెండర్లు పిలిచింది. సాంకేతిక కారణాలను చూపి అప్పటి గుత్తేదారు సంస్థ కాలువ నిర్మాణం నిలిపేసింది.

మరోదఫా ఆమోదం తెలిపినా..

మొదటి అలైన్‌మెంట్ ప్రకారం నల్లమల సాగర్ నుంచి తీగలేరు ప్రధాన కాలువ యర్రగొండపాలెం మండలం వీరాయపాలెం సమీపంలో 48.15 కిలోమీటర్ల వద్ద ముగియనుంది. అక్కడి నుంచి టీ-5 కాలువ మొదలవ్వాలి. ఓ ప్రైవేటు సంస్థ ద్వారా సర్వే చేసి అటవీ సరిహద్దును ఆనుకుని కాలువ తీసి పుల్లలచెరువు సమీపంలోని చిన్నకండలేరు చెరువులో కలిసేలా గత ప్రభుత్వం రీడిజైన్ చేసింది. గత వైసిపి ప్రభుత్వం మూడేళ్ల పాటు ఆ కాలువ పనులను పట్టించుకోలేదు. అనంతరం గతంలోని రీడిజైన్ ఆమోదం తెలుపుతూ పచ్చజెండా ఊపింది. గతేడాది ఆగస్టులో తీగ లేరు బ్రాంచ్ కాలువకు రూ.83.78 కోట్లతో పరిపాలనా అనుమతులు ఇస్తూ జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటివరకు ఈ పనులు చేస్తున్న జయప్రకాష్, గాయత్రి కంపెనీలకు కాకుండా టెండర్లను పిలిచి కొత్త గుత్తేదారుకు పనులు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు వెలువడి కూడా రెండేళ్లు దాటింది. వైసిపి ప్రభుత్వం మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వంలోనైనా టి-5 కాలువను పుల్లలచెరువు మండలంలోని చిన్న కండ్లేరు వరకూ పొడిగించి నిర్మాణ పనులు ప్రారంభించాలని పుల్లలచెరువు మండల రైతులు కోరుతున్నారు.

భూములు బాగు పడతాయని ఆశపడ్డాం

ఆకుల ఏర్రకోటయ్య, పుల్లలచెరువు



టి-5 కాలువతో రాళ్ల భూములైనప్పటికీ రత్నాలు పండుతాయని ఆశ పడ్డాం. ప్రభుత్వం కాలువ వస్తుందని ఊరిస్తుంది తప్పా ప్రయోజనం లేదు. మెట్ట పొలాలు కావడంతో బోర్లలో నీళ్లు పడక, పంటలు వేసుకోలేక నష్టపోతున్నాం. కాలువ వస్తే మా జీవితాలే మారిపోతాయి.

టి-5 కాలువ వస్తుందన్న నమ్మకం లేదు

గొడుగు నారాయణ, పుల్లలచెరువు



టి-5 కాలువ ద్వారా సాగునీరు వస్తుందన్న నమ్మకం లేదు. గత ఐదేళ్ల నుంచి కాలువ వస్తుందని పాలకులు చెబుతూనే ఉన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా కాలువ నిర్మాణంలో కదలిక లేదు. బోర్ల వేయించి నష్టపోలేక భూములను బీడు భూములుగా వదిలేశాం.



మహిళలకు శిక్షణ ఇస్తున్న డాక్టర్ నీహారిక

విలువ ఆధారిత పదార్థాల తయారీపై మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బి. నీహారిక ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు మహిళా రైతులకు టమోటాతో విలువ ఆధారిత పదార్థాల తయారీపై గురువారం ప్రథమ శ్రేణి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీహారిక మాట్లాడుతూ నిత్య జీవితంలో రోజు వాడే కూరగాయలలో టమోటా ప్రధానమైనదని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆహార పదార్థాలలో విరివిగా ఉపయోగించే ముడి సరుకు టమోటా అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 62,000 హెక్టార్లలో టమోటా సాగు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా సుమారు రూ.22.17 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందన్నారు.ధరల వ్యత్యాసం మరియు టమోటాల నిల్వ జీవితం తక్కువ ఉండడం వల్ల సరియైన కోల్డ్ స్టోరేజీ వసతులు లేక రైతులు కొన్నిసార్లు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. (టమోటాలతో ఆరోగ్యకరంగా కెచప్, సాస్, పచ్చడి, వడియాలు మరియు సూప్ పొడి తయారీపై మహిళలకు అవగాహన కలిగించి శిక్షణ ఇచ్చారు. టమోటా తో విలువ ఆధారిత పదార్థాలు తయారుచేసుకోవడం వల్ల మార్కెట్‌లో డిమాండ్ పెరిగి రైతులకు రెట్టింపు ఆదాయం వస్తుందని తెలిపారు.

ప్రమాదభరితంగా చిన్నగంజాం ఫ్లైఓవర్

- బ్రిడ్జిపై గుంతలు

- బయట పడిన ఇసుప చువ్వలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

దిగమర్రు - ఒంగోలు 216 జాతీయ రహదారి లో చిన గంజాం వద్ద వున్న ఫ్లైఓవర్ బ్రిడ్జికి ప్రమాదం పొంచి వుంది. నాలుగేళ్ళ క్రితం నిర్మించిన ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పై గతం నుంచి ఆరోపణలు వున్నాయి. రహదారి - బ్రిడ్జి ని అనుసంధానం చేసే జాయింట్లు సక్రమంగా లేకపోవడంతో బ్రిడ్జిపై రాకపోకల సమయంలో వాహనాలు ఎగిరెగిరి పడుతున్నాయి. ఈ విషయం గురించి ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ రహదారుల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అరకొర మరమ్మతులు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జి శ్లాబ్ లేచి పోయింది. దీంతో ఇనుప



బ్రిడ్జిపై బయటకు కనిపిస్తున్న ఇనుప చువ్వలు

చువ్వలు బయటకు కనిపిస్తునానయి. బ్రిడ్జి పై పెద్దగా గుంతలు పడ్డాయి. వేగంగా వచ్చే వాహనాలు ఈ గుంతల్లో పడి ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉంది. ఒంగోలు - బాపట్ల మధ్యలో జాతీయ రహదారిలో వున్న రెండు బ్రిడ్జిలది ఇదే పరిస్థితి. తక్షణమే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టిన ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

భార్యను హతమార్చిన భర్త

ప్రజాశక్తి - శింగరాయకొండ

భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ చివరకూ ఓ ప్రాణాన్ని బలిగొంది. ఈ ఘటన మండల పరిధిలోని ఊళ్లపాలెం గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... ఊళ్లపాలెంకు చెందిన పుట్టా వెంకట్రావు రాత్రి ఏడు గంటల సమయంలో మద్యం తాగి ఇంటికి వచ్చాడు. మద్యం మత్తులో తన భార్య లక్ష్మీ తిరుపతమ్మ (24)తో ఘర్షణ పడ్డాడు. ఈ క్రమంలో తిరుపతమ్మ కర్రతో వెంకట్రావును కొట్టింది. దీంతో ఆగ్రహించిన వెంకట్రావు చాకుతో తిరుపతమ్మ



మృతురాలు లక్ష్మీ తిరుపతమ్మ

గొంతు కోశాడు. స్థానికులు 108 వాహన సిబ్బంది సమాచారం అందిం చారు. సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని తిరుపతమ్మను వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతిచెందింది. సమాచారం అందుకున్న ఎస్‌ఐ బి. మహేంద్ర ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

నేటి నుంచి 'పల్లెపండుగ'

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం నుంచి 20 వరకూ పల్లెపండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వై. మహలక్ష్మి తెలిపారు గ్రామాభివద్ధిలో భాగంగా రూ. 4.30 కోట్లతో 17 పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పల్లెపండగ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. అభివృద్ధి పనులను ఎమ్మెల్యే విజయకుమార్ శంకుస్థాపన చేయనున్నట్లు ఆమె తెలిపారు. గ్రామాల వారిగా షెడ్యూల్ ప్రకటించినట్లు తెలిపారు. 18న చేకూరపాడు, నిడమానూరు, పోతవరం, ఓబన్నపాలెం,ఎం ముప్పాళ్ళ, మట్టిగుంట, కండ్లగుంట, 19న చదలవాడ, ఉప్పు గుండూరు, ఈదుమూడి, తక్కెళ్ళపాడు,20న కనపర్తి, అమ్మనబ్రోలు, చౌటపాలె, రాపర్ల, మాచవరం, నాగులుప్పలపాడు, చీర్వానుప్పలపాడు, టి.అగ్రహారం గ్రామాల్లో పల్లెపండగ నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని దాసిరెడ్డిపాలెం గ్రామంలో పేకాట శిబిరంంపై గురువారం దాడులు నిర్వహించి ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.5.620 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బైకులు ఢీకొని... టిడిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి-మార్కాపురం



శామ్యూల్ (ఫైల్)

బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో టిడిపి కార్యకర్త మృతి చెందాడు. ఈ ఘటన మార్కాపురం పట్టణంలోని ఎస్‌వికెపి కళాశాల సమీపంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పట్టణం 35వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త కూరపాటి రాజశేఖర్ (40) మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్‌రెడ్డి రాజశేఖర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళుర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణ ఎస్‌ఐ ఎం.సైదుబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-కొండపి : ఎస్‌సి,ఎస్‌టి అభ్యర్థులు డిఎస్‌సి ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని కొండపి సహాయ సాంఘి సంక్షేమ శాఖ అధికారి యు.దానయ్య తెలిపారు. ఈ నెల 21లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించిన ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ, ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.5 లక్షల లోపు ఉండాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన డిఎస్‌సి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మద్దిపాడు

పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణాలకు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపిడిఒ జ్యోతి తెలిపారు. ఉదయం 10 గంటలకు లింగంగుంట, 10.30 గంటలకు పెద్దకొత్తపల్లి, 11 గంటలకు నందిపాడు, నేలటూరు, కొలచన కోట, 11.30 గంటలకు గుండ్లాపల్లి, 12 గంటలకు నాగన్నపాలెం, 12.30 గంటలకు రాచవారిపాలెంలో సిసి రోడ్లు, సైడ్ కాలవల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.



వివాహ వేడుకలకు హాజరైన ఎంఎల్ఎ ఏలూరి

వివాహ వేడుకల్లో ఎంఎల్ఎ ఏలూరి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని వింజనంపాడు గ్రామానికి చెందిన ఆదిబాబు కుమార్తె వివాహ వేడుకలకు స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు హాజరైవాదువ్, వరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, అదిబాబు బంధువులు పాల్గొన్నారు.



టపాసుల దుకాణాన్ని పరిశీలిస్తున్న డిఎస్పి శ్రీనివాసరావు

టపాసుల దుకాణాల పరిశీలన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

అనుమతుల మేరకే, నిబంధనలకు లోబడి మాత్రమే విక్రయాలు జరపాలని డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు దీపావళి దుకాణాల నిర్వాహకులకు సూచించారు. మండలలోని రెండు హెూల్ సేల్ దీపావళి టపాసులు దుకాణాలను ఆయన గురువారం పరిశీలించారు. లైసెన్సులు ఉన్నవారు మాత్రమే దీపావళి టపాసులు విక్రయానికి అర్హులని తెలిపారు. లైసెన్సులు లేని వారు వికయాల జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి రోజు విక్రయాలు జరిపే రిటైల్ దుకాణం దారులకు గుల్లపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల్లో స్థలాన్ని పరిశీలించారు. గతంలో పంచాయతీ కార్యాలయం వద్ద విక్రయాలు జరుపుతూ ఉండగా జాతీయ రహదారి నేపథ్యంలో ఈ ఏడాది నుండి గుల్లపల్లి హైస్కూల్లో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసేందుకు డిఎస్పి, ఎస్ఐ అనిల్ కుమారు పరిశీలించారు.



విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వేటపాలెం

దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చీరాల డిప్యూటి డిఇఒ అబ్బరాజు శ్రీనివాసరావు అన్నారు. అక్కయ్యపాలెం జెడ్పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం భవనం బద్రిరెడ్డి అధ్యక్షతన గత ఏడాది 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన చేబ్రోలు శేఖరబాబు నగదు, మెమంటో అందజేశారు. 470 మార్కులతో ప్రధమ స్థానం పొందిన పి అనూరాధకు రు.8వేలు, 466మార్కులతో ద్వితియ స్థానం పొందిన జె మహేష్‌కు రు.6వేలు, 462 మార్కులతో తృతీయ స్థానం పొందిన వి మీనాక్షికి రు.5వేలు అందజేశారు. హెచ్ఎం బద్రిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే గ్రామాల్లో మన బడి అనే ఫీలింగ్ ప్రతి ఒక్కరికి కలగాలని అన్నారు. దాత శేఖర్‌బాబు మాట్లాడుతూ 35ఏళ్ల క్రితం ఈ గ్రామ ప్రాథమిక పాఠశాల నేడు ఉన్నత పాఠశాల స్థాయికి అభివృద్ధి అయ్యిందని అన్నారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు సుధీర్, కల్పన, పాఠశాల సిబ్బంది శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనురాధ, అంజమ్మ, బాలసుబ్రమణ్యం, ఖమరున్నిసా బేగం, శివకృష్ణ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా గొంతుకైన పిడిఎఫ్ ఉద్యమ అభ్యర్థులను బలపరచాలని యుటిఎఫ్, సిఐటియు నాయకులు కోరారు. కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఓటరుగా నమోదుకు పట్టణంలోని నల్లూరి హాస్పటల్ బజార్ సదాశివ కాంప్లెక్స్‌లోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కార్యాలయంలో పిడిఎఫ్, సిఐటియు, యుటిఎఫ్‌గా ఓటర్ నమోదు సెంటర్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి సుబ్రమణ్యం, సిఐటియు జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఉద్యోగ, కార్మిక, నిరుద్యోగ యువత, ఇతర ప్రజా సమస్యలు, వివిధ ఫెడరేషన్స్ తరపున పిడిఎఫ్‌గా ఇప్పటి వరకు చట్టసభల్లో శాసన మండలిలో బయట జరిగే ఉద్యమాల్లో ప్రజా గొంతుక వినిపిస్తున్నదని అన్నారు. రాజకీయాలకు అతీతంగా కొంతమంది మేధావు లకు చట్ట సభల్లోకి అవకాశం కల్పించే పట్టభద్రులు స్థానంలో రాజకీయ పార్టీలుకు కాకుండా ఉద్యమ అభ్యర్థులుగా ఉన్న పిడిఎఫ్‌ను బలపర్చాలని కోరారు. నవంబర్ 6వరకు యుటిఎఫ్, సిఐటియు, ఇతర ప్రజాసంఘాలుగా ఓటు



యుటిఎఫ్, సిఐటియు ఆధ్వర్యంలో ఓటర్ల నమోదు కేంద్రం

నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8వరకు ఉచితంగా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రులు ఉపయోగించుకోవాలని కోరారు. సమచారం కోసం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి సుబ్రమణ్యం 8099277623, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ 91770 75876ను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్, సిఐటియు నాయకులు జి రవీంద్ర, రాజభూషణం, సుబ్బారావు, రత్నరాజు, ఆశీర్వాదం, కె రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తామని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గంలో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించారు. క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలు వింటూ వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన పలువురు అధికారులు ఎంఎల్ఎను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజలు మెచ్చేలా అధికారులు పాలన సాగించాలని సూచించారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పునరంకితం కావాలని అన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వలపర్ల, రాంకూరు, వింజనంపాడు, పమిడిపాడు, జొన్నతాళి గ్రామాల్లో పర్యటించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ ధ్వంసమైనట్లు ఆరోపించారు. రోడ్లు, డ్రైన్లు మరమ్మత్తులకు నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసిన జగన్ సర్కార్ సంక్షేమం పేరుతో ప్రజలను దోచుకుందని ఆరోపించారు. గ్రామాల్లో అన్ని



ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. దశలవారీగా, ప్రణాళికా బద్ధంగా, ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో పనిచేస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టిందన్నారు. అన్ని గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు, ఎరువులు అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. రోటరీ క్లబ్ జాష్టి మోహనరావు, అధ్యక్ష, కార్యదర్శులు మద్దుమాల కోటేశ్వరరావు, లక్ష్మయ్య, హీరో షో రూమ్ అధినేత కళ్లేపల్లి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం జరిగిన మండల పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. గత ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. ఒక శాఖలో ఉన్న నిధులు ఇంకో శాఖకు కేటాయించి అత్యంత దారుణంగా దోచేశారని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దొంగల్లాగ ఇష్టానుసారంగా నిధులు పంచుకున్నారని ఆరోపించారు. వాటన్నిటిని ప్రక్షాళన చేసి ప్రజలకు మంచి పాలన అందించే విధంగా అడుగులు వేయాలని అన్నారు. మండలంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. అధికారుల్లో



మండల పరిషత్ సమావేశంలో ఎంఎల్ఎ నరేంద్ర వర్మ

మార్పు రాకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరావు, తహశీల్దారు సుందరమ్మ, ఎంపిపి యారం వనజ, జడ్పిటిసి పిట్ల వేణుగోపాలరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సుబ్బారావు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి 'ఉపాధి' నిధులు

ప్రజాశక్తి - బాపట్ల

క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు బలోపేతానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగిస్తున్నట్లు ఎంపిడిఒ బి బాబురావు తెలిపారు. మండలంలోని తూర్పు బాపట్ల పంచాయతీ నందిరాజు తోటలో రూ.16లక్షలు ఉపాధి పథకం నిధులతో



ప్రహరీకి శంకుస్థాపన చేస్తున్న ఎంపిడిఒ

అంగన్‌వాడి కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన గ్రామస్తులతో కలిసి చేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంస్థ రాష్ట్ర మాజీ ఛైర్మన్ తాతా జయప్రకాశ్ నారాయణ, ముక్కామల సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, సంగం డైరీ డైరెక్టరు మరీదు వెంకటేశ్వరరావు, కందుల బాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొండయ్య

టిడిపి సభ్యత్వంపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

తెలుగుదేశం సభ్యత్వ నమోదు పట్ల ప్రజలకు అవగాహన కల్పించి సభ్యులుగా చేర్చాలని ఎంఎల్ఎ కొండయ్య అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయిలో సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యత్వం నమోదుపై శిక్షణ నిర్వహించారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. పార్టీ సానుభూతి పరులను సభ్యులుగా చేర్చడం ద్వారా గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సభ్యత్వం చేర్చాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకురాలు డాక్టర్ సజ్జా హేమలత, టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, వేటపాలెం అధ్యక్షులు బొగ్గుల పార్థసారథి, క్లస్టర్ ఇంచార్జిలు, హౌస్ మ్యాపింగ్ చేసిన బూత్ ఇంచార్జీలు, తెలుగుదేశం వివిధ స్థాయిల కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఎస్‌పి కె ఏడుకొండలు

పోస్టల్ సేవలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని పోస్టాఫీసుల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ డివిజన్ పోస్టల్ ఎఎస్పి కె ఏడుకొండలు కోరారు. పేటేరులో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. వివిధ పోస్టల్ పథకాలపై అవగాహన కల్పించారు. పోస్టాఫీసులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికి ఆధార్ అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ఖాతాదారుని ఖాతాలో జమ అవుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోస్టల్ భీమా నందు క్యాట్ పథకం కింద ఖాతాదారుడు ప్రతినెల రూ.740 ప్రీమియం చెల్లిస్తే ప్రమాదవశాత్తు అనుకోని సంఘటన జరిగి మరణిస్తే రూ.15లక్షల భీమా లభిస్తుందని తెలిపారు. రూ.549 ప్రీమియం చెల్లిస్తే రూ.10లక్షలు భీమా వస్తుందని తెలిపారు. ప్రజలు పోస్టాఫీసు నందు తమ ఖాతాలను ప్రారంభించుకుని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందాలని కోరారు.

వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు



బొర్రా గీతికశ్రీ

గుంటూరు జిల్లా వేజండ్ల జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఎస్‌జిఎఫ్ఐ నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఎంపికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు మండలంలోని సూరేపల్లి విపి అండ్ జిఎస్ఎం ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని బొర్రా గీతికాశ్రీ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం కూచిభట్ల శ్రీనివాసు శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లా హిందూపురంలో ఈ నెల 21 నుండి 23 వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో గీతికా శ్రీ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ మేరకు పాఠశాల పాలక వర్గ అధ్యక్షులు వేపూరి చలమయ్య, కార్యదర్శి రావు వెంకట కృష్ణారావు పిఇటి జివిఎస్ నాగేశ్వరరావును, విద్యార్థిని బొర్రా గీతికాశ్రీని అభినందించారు.

తగ్గని వరద నీటి ఉధృతి

- పొంగి పొర్లుతున్న వాగులు
- నీట మునిగిన పొలాలు
- పంటలను పరిశీలించిన అధికారులు
- నిలిచిన రాకపోకటు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

వాయుగుండం ప్రభావంతో గత మూడురోజులుగా కురిసిన వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గురువారం వాన తెరిపి ఇచ్చినప్పటికీ వరద నీటి ఉధృతి తగ్గలేదు. మండల పరిధిలోని కొత్తకోట, మట్టిగుంట వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాకపోలకు నిలిచి పోయాయి. అధిక వర్షం కారణంగా మిర్చి ,మినము, వరి, సజ్జ, కూరగాయాల పంటలు నీట మునిగాయి. పంటలు నీటిలోనే ఉండటంలో ఏపంట చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. నాగులుప్పలపాడులో వానకు తడిసిన సజ్జ పంటను వ్యవసాయ శాఖ జెడిఎ శ్రీనివాసరావు, స్థానిక ఎఒ వెంకట్రావు గురువారం పరిశీలించారు. పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ఉప్పగుండూరు అంబేద్కర్ నగర్‌లో నిలిచిన అధికారులు నీటిని బయటకు పంపారు. చదలవాడలో తెగిన రామన్న చెరువు కట్టకు యుద్ధప్రాతిపదికన ఎంపిడిఒ మహలక్ష్మి ఆధ్వర్యంలో జెసిబితో మరమ్మతులు చేపట్టారు.

రహదారి గండి పరిశీలన

అధికవర్షాలకు మండల పరిధిలోని మాచవరం సమీపంలోనున్న దండువాళ్ళ వాగుపై ఉన్న నేల చప్టా వద్ద రహదారికి గండి పడింది.దీంతో నీరంతా పొలాల్లోకి ప్రవహించింది. భూమి కోతకు గురి కావడంతో రైతులు నష్టపోయారు. తహశీల్దారు కె. ప్రవీణ్ కుమార్ , పంచా యత్ రాజ్ ఎఇ కుమార్ తెగిన దండువాళ్ల వాగును గురువారం పరిశీలించారు. త్వరలో మరమ్మతులు చేపడతామని వారు తెలిపారు.

టంగుటూరు : అల్పపీడనం ప్రభావంతో కురిసిన వర్షాలకు ముసి, పాలేరు వాగులు ఉధృతంగా ప్రవహించాయి. మంగలి వాగు, ఇనగలేరు, నల్లవాగులు పొంగి ప్రవహించాయి. టంగుటూరు మండలం ఆలకూరపాడు. పొందూరు, గొర్లమిట్ట, రాజుపాలెం, లక్ష్మక్కపాలెం గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. ఎం. నిడమనూరు, కె. ఉప్పలపాడు గ్రామాల మధ్య ఉన్న ముసి వాగు చప్టాపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అధికారులు అక్కడ రాకపోకలను నిలుపుదల చేశారు. భారీ వర్షం కారణంగా టంగుటూరు అరుంధతి నగర్‌కు చెందిన పట్టా కోటేశ్వరరావు పెంకుటిల్లు కూలి పోయింది.టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామంలో శ్రీ అనంత కోదండ రామ స్వామి దేవాలయంలోకి అడుగు ఎత్తున వర్షం నీరు చేరింది.




పొంగి ప్రవహిస్తున్న కొత్తకోట వాగు (న్రాగులుప్పలపాడు)



మాచవరం సమీపంలోని దండువాళ్ళ వాగు నేల చప్టా వద్ద రహదారికి పడిన గండి (నాగులుప్పలపాడు)



ముసి వాగు వద్ద రాక పోకలను నిలిపి వేసిన అధికారులు (టంగుటూరు)



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రామారావు

పోతుల రంగయ్యకు నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరులోని కొండపి రోడ్డులో నున్న ఎస్ఎస్‌టిసి ఆవరణంలో పోతుల రంగయ్య 97వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుల రంగయ్య చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పోతుల నరశింహారావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు కామని నాగ శ్రీను, నాయకులు కసుకుర్తి. శ్రీధర్, పమిడి చిన సుబ్బా నాయుడు, తులసిరావు, చిడిపోతు వేంకటేశ్వర్లు, లక్ష్మయ్య, కోటేశ్వరరావు, కామినేని కోటేశ్వరరావు, గుడిపూడి నరసింహారావు, సుబ్బారావు, పులివర్తి రాఘవయ్య, పూనాటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

సైన్స్ కోర్సులకు అనుమతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని పిఎన్‌సిఎ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో 2024-25 విద్యాసంవత్సరం నుంచి పీజీలో సైన్స్ కోర్సులకు అనుమతి మంజూరైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.గీతారాణి తెలియజేశారు. ఎంఎస్‌సి విభాగంలో కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజి, మేధమాటిక్స్, స్టాటిస్టిక్స్, మైక్రోబయాలజీ, సైకాలజీ, ఫుడ్ మరియు న్యూట్రిషన్ సైన్స్ మొదలగు కోర్సులకు అనుమతి మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఆసక్తి కలిగిన వారుఈనెల 31లోపు స్టడీ సెంటర్‌లో జాయిన్ కావచ్చని తెలిపారు. సైన్స్‌తో పాటు బిఎ, మికాంలో అన్ని సబ్జెక్టులు, ఎంకాంమరియు ఎంఎలో అన్ని సబ్జెక్టులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రమోషన్స్ కోరుకునే ప్రభుత్వ ఉద్యోగులు, గహిణుల,న ఉన్నత విద్య చదవాలనుకునే ప్రైవేటు ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గీతారాణి తెలిపారు.

ఉచిత పశువైద్య శిబిరం

పజాశక్తి-నాగులుప్పలపాడు

పశువుల్లో వచ్చే గొంతు వాపు వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధకశాఖ జెడిఎ డాక్టర్ బేబిరాణి తెలిపారు. మండల పరిధిలోని మద్దిరాలపాడు గ్రామంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా బేబిరాణి మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. వైద్యశిబిరంలో 35 గేదెలకు గర్భకో వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు.15 పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించారు. 100 దూడలకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పది దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు కె. అనురాధ, పి.ప్రసన్న, పశువైద్య సహాకుడు వెంకట్రావు, పశుపోషకులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న గ్రంథపాలకుడు, విద్యార్థులు

వాల్మీకి జయంతి

ప్రజాశక్తి నాగులుప్పలపాడు : ఉప్పగుండూరు శాఖా గ్రంథాలయంలో ప్రముఖ ప్రాచీన కవి వాల్మీకి జయంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం సామాజిక సేవా కార్యకర్త టి. శ్యామూల్ మాట్లాడుతూ వాల్మీకి భారతీయ ఇతిహాస సాహిత్యంలో అత్యంత ప్రమఖమైన ప్రాచీన కవి అరి తెలిపారు. వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణం ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచినట్లు తెలిపారు. వాల్మీకి జీవిత విశేషాలు, ఆయన చరిత్ర గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు ఎ. ప్రసాదు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుపాను బాధితులను ఆదుకోండి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలో తుపాను ప్రభావిత ప్రాంతాలైన శివారు కాలనీ ప్రజలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శివారు ప్రాంతమైన మదర్ థెరిస్సా కాలనీ ప్రజలను సిపిఎం నగరం కమిటీ బందం గురువారం పరామర్శించింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కాలనీలో వర్షపు నీరు కారణంగా ఇళ్లల్లోకి నీళ్ళు వచ్చాయని వాపోయారు. తుపాన్ కారణంగా గత మూడు రోజుల నుండి ఏ పనికి వెళ్లలేదని, ఇళ్ళు రావటంతో వంట కూడా చేసుకోలేని పరిస్థితులలో ఉన్నామన్నారు. తెచ్చుకున్న సరుకులు అయిపోయాయి కనీసం పునరావాసం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు తుఫాను గురైన కాలనీలో నిల్వ నీటిని బయటకు పంపాలని, కాలనీలో ఉన్న వాసులకు తగిన వసతులు కల్పించాలన్నారు. ప్రతి కుటుంబానికి 20 కిలోల బియ్యం, సరుకులు, నష్టపరిహార చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు ,నగర నాయకులు ఎస్‌డి. హుస్సేన్ ,టి.మహేష్, సభ్యులుఆర్.సురేష్, పాల్గొన్నారు..



మదర్ థెరిస్సా కాలనీ ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం నేతలు

మున్సిపల్ టీచర్స్ సమస్యలు పరిష్కరించండి


యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మున్సిపల్ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఇఒ కార్యాలయం వద్ద గురువారం సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సౌకర్యాలు మున్సిపల్ ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో తగినంత మంది సబ్జెక్ట్ టీచర్స్ లేరని, పండిట్, పిఇటి, ఎస్‌జిటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.రవి మాట్లాడుతూ మున్సిపల్ టీచర్స్‌కు వెంటనే బదిలీలు చేపట్టాలని, ఆర్థిక భారం లేని సమస్య జిపిపి ఖాతాలు తెరవటం లాంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే యుటిఎఫ్ రాష్ట్ర పిలుపులో భాగంగా ఈనెల 24న డైరెక్టర్ కార్యాలయం వద్ద 24 గంటల ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. సత్యాగ్రహ దీక్షలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.బాలరాజు, ఒంగోలు నగర అధ్యక్షులు డి.జ్యోత్స్న, ప్రధాన కార్యదర్శి సిహెచ్.లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు



ఆంధ్రప్రదేశ్ మారిటైంబోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మేనకోడలి ఓణీల వేడుకలు కొత్తపట్నంలోని నల్లూరి గార్డెన్స్‌లో గురువారం రాత్రి నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

- ప్రజాశక్తి, కొత్తపట్నం



మద్యం బాటిళ్ళను ధ్వంసం చేస్తున్న పోలీసులు

పట్టుబడిన మద్యం బాటిళ్లు ధ్వంసం

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో గతంలో స్వాధీనం చేసుకున్న వెయ్యి అక్రమ మద్యం బాటిళ్లను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్‌పి జి రామాంజనేయులు పర్యవేక్షణలో బాపట్ల పట్టణ సిఐ అహ్మద్ జానీ ఆధ్వర్యంలో ఎస్ఐ విజయ్, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో మద్యం బాటిళ్లను డంపింగ్ యార్డ్ వద్ద ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సీఐ అహ్మద్ జానీ మాట్లాడుతూ అక్రమంగా మద్యం తరలించినా, నిల్వ చేసి అమ్మకాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న వైసిపి నాయకులు

విగ్రహాలను తిరిగి ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

పురపాలక సంఘంలో గతంలో తీర్మానం చేసిన విధంగా రహదారి విస్తరణలో భాగంగా తొలగించిన విగ్రహాలను తిరిగి అదే స్థానంలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘురామ రెడ్డికి వైసిపి నాయకులు వినతి పత్రం గురువారం అందజేశారు. మున్సిపాలిటీలో చేసిన తీర్మానం ప్రకారం పట్టణంలోని ప్రధాన కూడలి ప్రాంతాల్లో గతంలో ఉన్న విగ్రహాలను యధాతథంగా ఏర్పాటు చేయాలని కోరారు. వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పట్టణంలో పారిశుధ్యం లోపించిందని అన్నారు. వెంటనే వర్షపు నీరు తొలగించే చర్యలు చేపట్టాలని కోరారు. మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి సూచనల మేరకు పట్టణంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు వైసీపీ సహకారం ఉంటుందని వైసిపి పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, వైసిపి మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు జోగి రాజా, ఆడే చందు, తన్నీరు అంకమ్మరావు, అఫ్జల్, పసుమర్తి సాల్మన్, గోపి, శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జైభీమ్‌రావు పార్టీ ఇన్‌ఛార్జి హేబేలు

చిరుద్యోగులపై కక్ష సాధింపు

ప్రజాశక్తి - అద్దంకి

ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చిన్న స్థాయి ఉద్యోగస్తులపై కక్ష సాధింపు చర్యలు తీవ్రంగా ఉన్నాయని జై భీమ్ రావు భారత్ పార్టీ ఇన్‌ఛార్జి హేబేలు ఆరోపించారు. స్థానికంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంగులూరులో రాజకీయ కారణాలతో విఒఎలుగా పనిచేస్తున్న సుభాషిని, మీరాబీలను తొలగించగా వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు చెప్పారు. తమ అధినేత, హైకోర్టు న్యాయవాది శ్రావణ్ కుమార్ వాదనలతో హైకోర్టు ఆ ఇద్దరూ విఒఎలను కొనసాగించాలని ఆర్డర్ ఇచ్చినట్లు హేబేలు తెలిపారు.

పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ ఆనందబాబు



సిసి రోడ్డుకి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొండయ్య

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అమర్తలూరు మండలంలోని కూచిపూడి, వేమూరు మండలంలోని జంపని, వేమూరు గ్రామాల్లో గురువారం జరిగిన పల్లె పండుగలో శాసన సభ్యులు నక్క ఆనందబాబు మాట్లాడారు. నాలుగు నెలల తర్వాత మీడియా ముందుకు వచ్చిన సజ్జల రామకృష్ణారెడ్డి పట్ల పలు వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం సజ్జలకి నోటీసులు ఇవ్వడం కాదని, ఈడ్చుకొచ్చి లోపల పెట్టాలని, వారికి రెడ్ కార్పెట్ వేయాల్సిన అవసరం లేదన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రజాస్వామ్యహితంగా సాగుతుందని అన్నారు. తమ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం లేకపోతే గుడ్డలు ఉడదీసి ఊరేగించాల్సి వచ్చేదని అన్నారు, కానీ చట్టపరంగా నోటీసులు ఇస్తున్నామనేది గుర్తుపెట్టుకోవాలని అన్నారు. పల్లె పండుగ ద్వారా గ్రామాల రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. తహశీల్దారు సుశీల, నాయకులు జొన్నలగడ్డ విజయబాబు పాల్గొన్నారు.

కర్లపాలెం : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండలంలోని పేరలి గ్రామంలో పల్లె పండుగ గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో డ్వామా పిడి విజయలక్ష్మి, ఈఓపిఆర్డి ఐనంపూడి శ్రీనివాస రావు, ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎఇ రమేష్, టిడిపి మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, జడ్పిటిసి వేణుగోపాలరెడ్డి, వెంకటస్వామి, దేవరంపాటి రాజ, జోగి రాజేష్, తిరపతయ్య, ఆవుల కోనయ్య, జోగి సురేష్ పాల్గొన్నారు.

చీరాల : పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం పనిచేస్తుందని ఎంఎల్ఎ కొండయ్య అన్నారు. మండలంలోని ఈపురిపాలెం, గవినివారిపాలెం పంచాయతీల్లో పల్లె పండుగ వారోత్సవాలు గురువారం నిర్వహించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందని అన్నారు. పల్లె పండుగ ప్రగతికి అండగా వారోత్సవాల్లో భాగంగా గవినివారిపాలెం గ్రామంలో రూ.23లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు, రూ.30లక్షలతో ఈపురిపాలెంలో సిసి రోడ్ల నిర్మాణంకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

పంగులూరు : 'పల్లె పండుగ' పంచాయతీ వారోత్సవాల సందర్భంగా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నట్లు ఎంపిడిఒ కె స్వరూపరాణి అన్నారు. బైటమంజులూరు, భగవాన్ రాజుపాలెం, రామకూరు గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా బైటమంజులూరులో రూ.63.97లక్షల విలువచేసే పనులు చేపట్టామని తెలిపారు. గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డుకు, భగవాన్ రాజుపాలెంలో రూ.10లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రామకూరులో ఒక్కో రోడ్డుకు రూ.10లక్షల చొప్పున రెండు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఎఇ గడ్డం హనుమంతరావు, గృహ నిర్మాణ ఎఇ కిషోర్ కుమార్, ఎపిఒ సంతోషమ్మ, బైట మంజు లూరు సర్పంచి చక్రవరం రుక్మిణమ్మ, మాజీ సర్పంచ్ శివరాజు, తిరుమలరాజు, మాజీ ఎంపీటీసీ అచ్చిరాజు, శ్రీనివాసరాజు, రాధాకృష్ణంరాజు, భగవాన్ రాజుపాలెం అధ్యక్షులు నార్నే సుబ్బారావు, నార్నె శ్రీనివాసరావు, నార్ని శ్రీకాంత్, రామకూరు ఉప సర్పంచ్ పెడవల్లి అశోక్, సెక్రెటరీ ఎం శిరీష పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని జాగార్లమూడి, తనుబొద్దివారిపాలెం గ్రామాల్లో గురువారం పల్లె పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జావేద్ మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మించి ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

వేమూరు : వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క సిసి రోడ్డు కూడా నిర్మించకపోగా కనీసం రోడ్ల మరమ్మత్తులకు నోచుకోలేదని జనసేన నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు ఆరోపించారు. చుండూరు మండలం మున్నంగివారిపాలెం పంచాయతీలో రూ.34లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గత నెలలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఒకేరోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి గిన్నిస్ రికార్డు సాధించినట్లు తెలిపారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాల ద్వారా పవన్ కళ్యాణ్ మరో గిన్నిస్ రికార్డు కొట్టబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన బలపరిచి, గెలిచిన పంచాయితీకి రూ.34లక్షల నిధులు ఇచ్చిన డిప్యూటీ సీఎంకు, శాసన సభ్యులు నక్కా ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో వంతెన, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామమూర్తి, టిడిపి నాయకులు కుర్రి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వర్షాలకు మినుము దెబ్బతినడంతో రైతుల్లో ఆందోళన

నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - పంగులూరు

ఐదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో రైతులు సాగు చేసిన మినుము పంట పూర్తిగా ధ్వంసమైంది. మరో కొద్ది రోజుల్లో పంట చేతికి వస్తుందనుకున్న మినుము రైతుల ఆశలు అడియాసలు చేసింది. రూ.వేలల్లో పెట్టుబడులు పెట్టి సాగుచేసిన మినుము అధిక వర్షాలకు తమ కళ్ళముందే పూర్తిగా నాశనమైపోవడం రైతులను కృంగ తీసింది. నాగార్జున సాగర్ కాలువ నీరు ఆలస్యం అవుతుందని భావించిన రైతాంగం ముందుగా మినుము పంట సాగు చేసింది. రెండో పంటగా మొక్కజొన్న సాగు చేసుకోవచ్చనే ఆశతో మినుము సాగు చేశారు. జూలై నెల 10 నుండి 20 తేదీల్లోపు మినుము పంటను సాగు చేశారు. విత్తనాల ధరలు ఎక్కువైనప్పటికీ వాతావరణం కలిసి వస్తుందని, అధిక దిగుబడులు వస్తాయని ఆశించిన రైతులు 5వేల ఎకరాల్లో మినుము సాగు చేశారు. కొద్ది రోజుల్లో కోతకు వచ్చే దశలో ఉన్న మినుము పూర్తిగా తడిసిపోయింది. పైరు కోయటానికి కూడా వీలు లేకుండా తడిసిపోయి, మురిగిపోయింది. ఎకరాకు రూ.30వేలకుపైగా పెట్టుబడి పెట్టి పైరు సాగు చేసిన రైతులు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. 3,400 ఎకరాలకు మాత్రమే ఈ క్రాప్ నమోద చేసినట్లు తెలిపారు. మిగతా 16 వందల ఎకరాలు కౌలు రైతులుగా ప్రభుత్వం గుర్తించని కౌలు రైతులు సాగు చేసిందని భావిస్తున్నారు.

నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి

తనకున్న ఎకరం పొలంతో పాటు ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని మినుము సాగు చేశానని బైటమంజులూరు మినుము రైతు చక్రవరం తిరుమలరాజు తెలిపారు. ఎకరా రూ.18వేల చొప్పున కౌలుకు తీసుకున్నానని చెప్పారు. ఎకరాకు రూ.30వేల చొప్పున పెట్టుబడి పెట్టానని తెలిపారు. ఇప్పుడు వర్షాలకు పూర్తిగా పంట నష్టం జరిగిందని చెప్పారు. అధికారులు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.



చక్రవరం తిరుమలరాజు, మినుము రైతు



దెబ్బతిన్న మినుము పంటను పరిశీలిస్తున్న రైతులు

ఎకరాకు రూ.30వేల పెట్టుబడి వృథా

తాను ఎకరా రూ.15వేల లెక్కన ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని మినుము సాగు చేశానని మినుము రైతు సరికొండ శ్రీనివాసరాజు చెప్పారు. జూలై నెలలో మినుము సాగు చేస్తే నవంబరుకు మొక్కజొన్న రెండో పైరుగా సాగు చేసుకోవచ్చన్న ఆశతో మినుము పంట వేశామని తెలిపారు. ఎకరాకు రూ.30వేలు పెట్టుబడి పెట్టామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.



సరికొండ శ్రీనివాసరాజు, మినుము రైతు

మినుము రైతులను ఆదుకోవాలి

మండలంలో సాగుచేసిన ఐదువేల ఎకరాల మినుము పంట అధిక వర్షాలకు పూర్తిగా దెబ్బతినిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు పేర్కొన్నారు. జిల్లాలోని కొరిసపాడు, అద్దంకి, మార్టూరు, ఇంకొల్లు, పర్చూరు, చిన్నగంజాం మండలాల్లో మినుము పంట పూర్తిగా దెబ్బతినిందని తెలిపారు. అధికారులు పంట సాగు చేసిన దానిలో మూడో వంతు కూడా ఈక్రాప్ చేయలేదని తెలిపారు. కౌలు రైతులకు అనేక సాకులు చెప్పి ఈ క్రాప్ చేయలేదని అన్నారు. వాస్తవంగా ఈ వర్షాలకు కౌలు రైతులు ఎక్కువగా నష్టపోయారని చెప్పారు. అందువలన అధికారులు తక్షణమే పరిశీలించి ఈక్రాప్ తో ప్రమేయం లేకుండా నష్టపోయిన ప్రతి రైతుకు, ప్రతి కౌలు రైతుకు నష్టపరిహారం అందించాలని కోరారు.



తలపనేని రామారావు, రైతు సంఘం కార్యదర్శి




మాట్లాడుతున్న వరికుటి అశోక్ బాబు

వైసీపీ ఎంఎల్‌సి అభ్యర్థి పొన్నూరు

ప్రజాశక్తి - వేమూరు

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పూనూరు గౌతంరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైసీపీ ఇన్చార్జ్ వరికుట్టి అశోక్ బాబు కోరారు. పట్టభద్రుల ఎంఎల్‌సి వైసిపి అభ్యర్థిగా పోటీ చేయనున్న పూనూరు గౌతమ్ రెడ్డి పరిచయ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ వైసిపిని కాదని టిడిపికి ఎందుకు ఓట్లు వేసి గెలిపించామాని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. గౌతంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా మండలిలో ప్రజావాణిని విడిపించేందుకు వైసిపి తరపున పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం ముందుకు కొనసాగడానికి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



సమావేశంలో కలెక్టర్ జెవి మురళి, జెసి ప్రఖర్ జైన్

మురుగునీటి శుద్ధి ప్లాంట్‌కు భూమిని సేకరించాలి

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మురుగు నీటిశుద్ధి కేంద్రాలకు అవసరమైన భూమిని అధికారులు సేకరించాలని కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. చెత్త సంపద కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. మురుగునీటిని శుద్ధి చేసే ప్లాంట్‌ల ఏర్పాటుతో కాలుష్యాన్ని నియంత్రించగలమని తెలిపారు. జిల్లాలోని నాలుగు పట్టణాలలో 9 ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాపట్ల, చీరాల మున్సిపాలిటీల్లో ఒక ఒక్కొక్క ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమి ఉందని చెప్పారు. మిగిలిన ఏడు కేంద్రాలకు 14.82 ఎకరాల భూమి అవసరమన్నారు. బాపట్ల పట్టణంలో రెండు ప్లాంట్లకు 3.50 ఎకరాల భూమిని సేకరించాలన్నారు. చీరాల పట్టణంలో ఒక ప్లాంట్ ఏర్పాటు కొరకు రెండు ఎకరాలు, రేపల్లెలో రెండు ప్లాంట్ల కొరకు 4.89 ఎకరాలు, అద్దంకిలో రెండు ప్లాంట్ల కొరకు 4.50 ఎకరాల భూమి సేకరించాలన్నారు. చెత్త సంపద కేంద్రాల ఏర్పాటుతో పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచవచ్చన్నారు. ఇందుకోసం అవసరమైన భూమిని సేకరించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్, భూసేకరణ విభాగం పర్యవేక్షకులు పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షికి నివాళులర్పించిన ఎస్పీ తుషార్ డూడి

మహనీయుడు వాల్మీకీ మహర్షి: ఎస్పీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగాలని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అయన చిత్ర పటానికి ఎస్పీ పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని సంకలనం చేసిన మహనీయులు వాల్మీకి మహర్షి, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణ మధుర కావ్యాన్ని యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సమాజానికి అందించారన్నారు. మొదటి సారిగా సంస్కృతంలో శ్లోకాలను రచించినందున వాల్మీకి మహర్షికి ఆది కవిగా రామాయణానికి ఆది కావ్యంగా పేరు వచ్చిందన్నారు. రామాయణ మహాగ్రంథం ద్వారా మానవ కుటుంబ సంబంధాలను సమాజానికి తెలియజేశారని పేర్కొన్నారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని, రామాయణం స్ఫూర్తితో కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకొని ధర్మబద్ధంగా జీవించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు, ఎస్‌బి సీఐ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విజయనగరంకాలనీలో పడకేసిన పారిశుధ్యం

- విషజ్వరాల బారిన పడుతున్న గ్రామస్తులు
- కాలనీ చుట్టూ దిబ్బలుగా పేరుకుపోయిన చెత్త
- సచివాలయం వద్ద కనిపించని శుభ్రత
- పట్టించుకునే పంచాయతీ అధికారులే కరువు



ఇళ్ల వద్ద రోడ్లపైన నిలిచిన మురికి నీరు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని విజయనగరం కాలనీ పంచాయతీలో పారిశుద్ధ్యం తీరు చూస్తుంటే ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు ఉంది. ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు వసూలు చేయటంలో పెట్టే శ్రద్ధ ప్రజలు ఎదుర్కొనే పారిశుద్యం సమస్యపై అధికారులు పెట్టడం లేదు. వర్షాలకు తోడు విషజ్వరాలు విజృంభిస్తూండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్య లోపంతో ఎలాంటి అంటు రోగాల బారిన పడాల్సి వస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంటే తమ గ్రామంలో మాత్రం పారిశుధ్య పనులు సక్రమంగా చేయడం లేదని ఆరోపిస్తున్నారు. గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో గ్రామంలో పలు రోడ్లలో మురుగునీరు చేరి పారుదల లేక ఇళ్ల చుట్టూ నీరు నిలిచి ఉండడంతో దోమలు దాటికి మలేరియా, డెంగు వంటి జ్వరాలు వ్యాపిస్తాయని భయపడుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారుల్లో ఎలాంటి చలనం ఉండటం లేదు. గ్రామంలో కనీసం బ్లీచింగ్, ఫాగింగ్ వంటివి చల్లించిన దాఖలాలు లేవని అంటున్నారు. కాలనీలోకి వచ్చే ఆర్చి మొదటి లైన్లో ఐటిసి ప్రహరీగోడ వెంట పిచ్చి మొక్కలన్ని దట్టంగా పెరగటంతో పాములు సంచరిస్తూ ఇళ్ళలోకి వస్తున్నాయని భయం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో ఆ దారిలో నడవాలంటే బయపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య లోపంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెత్త దెబ్బలుగా పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. సచివాలయం వద్ద కూడా చెత్త దిబ్బలు తీయడం లేదంటే గ్రామంలోని పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గతంలో ఉన్న కార్యదర్శిపై గ్రామస్థులు అనేకసార్లు ఉన్నత అధికారులకు పిర్యాదులు చేశారు. ఉద్యగుల బదిలీల్లో ప్రస్తుతం తమ పంచాయతీకి నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి పారిశుద్యం పట్ల ప్రత్యేక ద్రుష్టి పెట్టి ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మెక్కలు పట్టుకున్న షాక్ కొడుతుంది : తెళ్ళ మురళి

పంచాయతీకి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చిల చెట్లు దట్టంగా పెరిగి ట్రాన్స్‌ఫార్మర్‌ను చుట్టుకొని ఉండటంతో వర్షం కురిసే సమయంలో మొక్కలకు విద్యుత్ వస్తుందని గ్రామవాసి తెళ్ళ మురళి అంటున్నారు. ఇటీవల ఒక దూడ కూడా విద్యుత్ ప్రమాదంకు గురై మృతి చెందినదని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ప్రక్కనే నిత్యం యువకులు వాలీబాల్ ఆడుతూ ఉంటారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చెట్లు తొలగించాలని కోరుతున్నారు.

సంస్కృతంలో పద్యాలు రాసిన తొలి కవి వాల్మీకి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

భారత దేశంలోనే సంస్కృతంలో పద్యాలు రాసిన తొలి కవిగా వాల్మీకి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వాల్మీకి మహర్షి జయంతి స్థానిక కలెక్టరేట్లో నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పమాలతో నివాళులర్పించారు. వేటగాడైన వాల్మీకి మహా ఋషిగా మారిన తదుపరి భక్తీభావంలో మునిగి పోయారని వివరించారు. డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఆర్డీఓ పి గ్లోరియా, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శివలీల, సిపిఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాపట్ల : మానవ సంబంధాల విలువలే ప్రధానంగా, శాస్త్రీయ దృక్పథంతో రచించిన రామాయణ కావ్య రచన వాల్మీకి దార్శనికతకు అద్దం పడుతుందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పి ప్రసూనరాణి అన్నారు. కళాశాలలో గురువారం నిర్వహించిన వాల్మీకి జయంతి సభలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కె శ్రీనివాసులు, టి మధుమతి, సి సంధ్యారాణి, ఎం శ్రీనివాసరావు, వి జ్యోతి, కె విజయ ప్రకాష్ పాల్గొన్నారు.

రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో స్థానిక మండల పరిషత్



వాల్మీకి మహర్షికి నివాళులు అర్పించిన జెసి ప్రఖర్ జైన్

కార్యాలయలో వాల్మీకి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ ఎం శోభారాణి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఓ రమేష్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు మూర్తి, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కో ఆర్డినేటర్ ఎర్రగళ్ల నాగలక్ష్మి పాల్గొన్నారు.

చీరాల : వాల్మీకి చిత్రపటానికి స్థానిక గ్రంథాలయంలో గ్రంధపాలకురాలు డి ధనమ్మ పులమాల వేసి గురువారం నివాళి అర్పించారు. భారతీయ ఇతిహాస సాహిత్యంలో అత్యంత ప్రముఖమైన, ప్రాచీన కవి వాల్మీకి అని అన్నారు. వాల్మీకి సంస్కృతంలో రాసిన రామాయణం ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధమైన కావ్యాల్లో ఒకటి అన్నారు. కార్యక్రమంలో పి హరిప్రసాద్ పాల్గొన్నారు.

టిడిపి నాయకులపై అట్రాసిటీ కేసు నమోదు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

దళితుడుని కులం పేరుతో దూషించిన ముగ్గురు అగ్రకులాలకు చెందిన తెలుగుదేశం నాయకులపై స్థానిక పోలీసు స్టేషన్లో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎం శివయ్య చెప్పిన వివరాల ప్రకారం మండలంలోని పెదలంక మధ్యగూడెంకు చెందిన గురిగపూడి ప్రసాదు అనే దళిత వ్యక్తి సెప్టెంబర్ 10న తన స్వగ్రామం నుండి పెసర్లంక మీదుగా విజయవాడ వెళ్లి మినుము విత్తనాలు తెచ్చుకునేందుకు ద్విచక్ర వాహనంపై బయలు దేరాడు. గ్రామం నుండి బయలుదేరి కొత్తగూడెం వరకు వెళ్ళగా తనకి ఎదురుగా ద్విచక్రం వాహనంపై వస్తున్న పెదలంక గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వేములపల్లి జగన్నాథరావు చౌదరి అనే వ్యక్తి ప్రసాద్ వాహనానికి అడ్డు వచ్చాడు. దీంతో కంగారుపడిన ప్రసాదు వాహనంపై నుండి క్రింద పడిపోయారు. అదేమిటని ప్రశ్నించిన జగన్నాథరావు తననే ఎదిరిస్తావా అంటూ కులం పేరుతో దూషిస్తూ తన కాలు చెప్పు తీసి ప్రసాదును కొట్టే ప్రయత్నం చేశాడని తెలిపారు. విషయాన్ని గమనించిన కొందరు గ్రామస్తులు ఆ ప్రాంతానికి చేరుకొని ఇరువురిని సర్ది పంపించారు. అంతటితో ఆగని జగన్నాథరావు తన అనుచరులను ప్రసాద్ ఇంటికి పంపించి జగన్నాథరావుకు చెందిన తన వాటర్ ప్లాంటు వద్దకు రమ్మంటున్నాడని ప్రసాద్‌ను పిలిపించారని, వాటర్ షెడ్‌కి వచ్చే సమయానికి జగన్నాథరావుతో పాటు తన సోదరుడు వేములపల్లి రత్న గోపాల్, వేములపల్లి రవి అనే ఇరువురు ప్రసాద్‌ను దుర్భాషలాడుతూ నిన్ను చంపి రేవులో పడేస్తే నీకు దిక్కేవర్రా, మమ్మలనే ఎదిరిస్తావా అంటూ కులం పేరుతో దూషించి భయభ్రాంతులకు గురిచేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వేములపల్లి జగన్నాథరావు, వేములపల్లి రత్న గోపాల్, వేములపల్లి రవి అనే వ్యక్తులపై అట్రాసిటీ సెక్షన్ 281, 126(2), 351(2)రెడ్‌విత్, 3(5)బిఎన్ఎస్, 3(1)(ఆర్),3(2)(విఎ) ఎస్‌సి, ఎస్‌టి పిఓఎ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా బాధితుడు గొరిగపూడి ప్రసాద్ అనే వ్యక్తిపై ఇచ్చిన ఫిర్యాదును కూడా నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



ఎండియు హేమ సుందర్‌కు నివాళులర్పిస్తున్న డాక్టర్ గణేష్

పొన్నపల్లి ఎండియు మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని పొన్నపల్లి ఎండియ వాహనదారు పులిమి హేమ సుందర్ ఆనారోగ్యంతో మృతి చెందారు. కనగాల గ్రామానికి చెందిన హేమ సుందర్ పొన్నపల్లి గ్రామ పౌర సరఫరాల శాఖ రేషన్ పంపిణీ వాహనదారుగా విధులు నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యానికి గురైన హేమ సుందర్ బుధవారం రాత్రి చెందారు. హేమ సుందర్ మృతదేహానికి వైసీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్, స్థానిక నాయకులు, ఎండియు సంఘం జిల్లా అధ్యక్షుడు, మండల నాయకులు నివాళులర్పించారు.



కొప్పరం మేజర్ కాలువ పూడిక తీస్తున్న దృశ్యం

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలో తుఫాన్ ప్రభావం ఉన్నప్పటికీ రైతు సంక్షేమమే ధ్యేయంగా పంట కాలువలన్నింటినీ బాగు చేయించి చివరి ఎకరాకు సాగునీరు అందించాలనే ధ్యేయంతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో కొప్పరం మేజర్ కాల్వ పూడిక తీత పనులు ప్రోక్లీన్ ద్వారా గురువారం ప్రారంభించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వ్యక్తిగతంగా చొరవ తీసుకుని పూర్తి చేశారు. మేజర్ కాల్వ కింద ఏల్చూరు, సజ్జాపురం, కొప్పరం గ్రామాల రైతులు 2వేల ఎకరాల్లో వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.



మతి స్థిమితం లేని వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మతిస్థిమితం లేని వ్యక్తి హల్ చల్

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని విఠల్ నగర్లో ఓ మతి స్థిమితం లేని వ్యక్తి చల్ చేశాడు. బట్టలు లేకుండా ఇళ్లపైకి ఎక్కి హడావిడి చేస్తున్న వ్యక్తిని చూసి స్థానికులు ఇళ్లలో దొంగ పడ్డారని భయందోళన చెందారు. ప్రజలు పట్టుకుందామని ప్రయత్నించినప్పటికీ ఇంటిపై కప్పుల నుంచి కిందకి దిగలేదు. అర్థం కానీ భాషలో వ్యక్తి కేకలు వేస్తుండటంతో చివరకు స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దింతో పోలీసులు అక్కడి చేరుకొని వ్యక్తిని తాళ్లతో కట్టి పోలీసు స్టేషన్‌కు తరలించారు. హిందీ రాష్టాలకు చెందిన వ్యక్తి ఇలా ఇళ్లపైకి ఎక్కి పిచ్చిగా ప్రవర్తించాడని పోలీసులు చెబుతున్నారు.



జెసిబితో ఇళ్లు కూల్చేస్తున్న దృశ్యం

ఆక్రమణలంటూ..ఇళ్లు కూల్చేశారు.!

రోడ్డున పడ్డ కుటుంబాలు

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు నగరం, పేర్నమిట్ట పరిధిలోని పారిశ్రామిక ఎస్టేట్ వద్ద ఆక్రమణలంటూ.. ఎన్నో ఏళ్లుగా పేదలు నివాసముంటున్న ఇళ్లను అధికారులు గురువారం జెసిబిల సాయంతో కూల్చేశారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా ఇళ్లు కూల్చేశారని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. 20 సంవత్సరాల నుంచి ఇక్కడే ఉంటున్నామని, తాము ఇప్పుడు ఎక్కడికి వెళ్లాలని మహిళలు బోరున విలపించారు. తమకు చావే శరణ్యమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇళ్లను కూల్చేస్తుండటంతో అక్కడ నివాసం ఉండే బాలికలు కన్నీటిపర్యంతమవడం చూపరులనూ కంటతడి పెట్టించింది.



విలపిస్తున్న బాలికలను ఓదారుస్తున్న మహిళా పోలీసులు

పంచాయతీల బలోపేతమే లక్ష్యం

'పల్లె పండుగ'లో మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

పంచాయతీలను బలోపేతం చేయటమే ప్రభుత్వ ఉద్దేశ్యమని, గత ఐదేళ్లలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా గత ప్రభుత్వం చేయలేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. మండలంలోని మోదేపల్లిలో జరిగిన పల్లె పండుగ వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. గ్రామంలో చేపట్టిన వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. తాను గ్రామాల్లో పర్యటిస్తూ.. సమస్యలు తెలుసుకుంటున్నానని తెలిపారు. పశువులు, జీవాలకు శాశ్వత షెడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వికలాంగులు, వయోవద్దులు, వితంతువులకు పెన్షన్లు కావాలని అడుగుతున్నారని, అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. పొలాలకు వెళ్లడానికి రోడ్లు కావాలని రైతులు కోరారని తెలిపారు. దీంతో పాటు ఈ ప్రాంతంలో బ్రిడ్జిలు మరమ్మతులకు గురయ్యాయని చెప్పారు. అద్దంకి నుండి మోదేపల్లి గ్రామానికి ధ్వంసమైన రోడ్డు మరమ్మతులకు రూ.70 లక్షల నిధులు మంజూరు చేశామని తెలిపారు. త్వరలో రోడ్డు వేయనున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం మరింత వేగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చనున్నట్లు తెలిపారు. దీపావళి నుండి ఉచిత గ్యాస్ అందించనున్నట్లు చెప్పారు. గతంలో వేరే ప్రభుత్వంలో గెలిచి సర్పంచులు నిరాశకు గురయ్యారని అన్నారు. నిధులు మంజూరు చేయకుండా పంచాయితీ నిధులను దారి మళ్లించారని విమర్శించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.40 లక్షల అభివద్ధి పనులకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఐదు మండలాల్లో రూ.20 కోట్లతో పనులు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో రూ.150 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3,500 కిలోమీటర్లకు పైగా సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీచరణ్, ఎంపిడిఒ సింగయ్య, విద్యుత్తు శాఖ అధికారులు, ఎపిఒ, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీరాజ్ ఈఈ హరేరామకృష్ణ మృతి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



హరేరామకృష్ణ (ఫైల్)

బాపట్ల జిల్లా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాగర్లమూడి హరేరామకృష్ణ గురువారం ఉదయం ఒంగోలులో గుండెపోటుతో మృతిచెందారు. జిల్లా ఇన్‌ఛార్జి ఈఈగా పనిచేస్తున్న హరేరామకృష్ణ ఇటీవల జరిగిన బదిలీల్లో పూర్తి స్థాయి ఈఈగా భాధ్యతలు చేపట్టారు. యోగా టీచర్ అయిన హరేరామకృష్ణ ఒంగోలులో ఉపాధ్యాయులకు ఉదయం యోగా చేయిస్తూ గుండెపోటుకు గురయ్యారు. హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మరణించారు.

ఎమ్మెల్యే ఏలూరి నివాళి

హరేరామకృష్ణ స్వగ్రామం పమిడిపాడులో ఆయన పార్థివదేహానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత

- జిజిహెచ్‌లో మంత్రి స్వామి,
కలెక్టర్ అన్సారియా ఆకస్మిక తనిఖీ



వైద్యులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరు గైన వైద్య సేవలు అందించడలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయో వృద్ధులు, వికలాంగులు, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. గురువారం మంత్రి డిబివి స్వామి, కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, నగర మేయర్ గంగాడ సుజాత, పర్యాటక అభివద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీలతో కలిసి ఒంగోలులోని జిజిహెచ్‌ను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి గదులు, అత్యవసర సేవా విభాగం, ఫిజియోథెరిపి యూనిట్, బ్లడ్ కలెక్షన్ యూనిట్, ఎన్టీఆర్ వైద్యసేవల కౌంటర్, కాన్పులు, పిల్లల వార్డులను వంటి విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి.. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ సిబ్బందిలో కొంత అలసత్వం, పారిశుధ్య నిర్వహణలో కొంత మేర లోపాలతో పాటు విధుల నిర్వహణలో సిబ్బంది మధ్య సమన్వయలోపం గుర్తించామన్నారు. ఈ లోపాలను సరిదిద్దుకొనుటకు కొన్ని సూచనలు చేశామన్నారు. జిల్లాలో ప్రధానమైన ఈ ఆసుపత్రి కి దూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు వచ్చి వైద్య సేవలు పొందుతున్నారన్నారు. వైద్య సేవలు కూడా కొంత సంతృప్తిగా ఉన్నాయన్నారు. వార్డుల్లో ఉన్న లోపాలను ఉన్నతాధికారులకు తెలియచేయడంలో సమన్వయ లోపం ఉందన్నారు. రిమ్స్‌లో రోగులకు అవసరమైన రేర్ గ్రూపులకు ప్రవేట్ బ్లడ్ బ్యాంక్ ల నుండి సేకరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకునేలా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులకు అవసరమైన ఆదేశాలు ఇచ్చామన్నారు.

మెరుగైన వైద్యసేవలకు కృషి

రిమ్స్‌లో ఓపి పెరిగేలా, మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ ఎ.తమీమ్అన్సారియా తెలిపారు. గైనిక్ వార్డులు, కొన్ని విభాగాలను పరిశీలించామని, వైద్య సేవలు అందించడంలో సంతృప్తిగా ఉన్నా, పారిశుధ్యం, సెక్యూరిటీ విషయాలలో కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన బ్లడ్ ను ప్రైవేట్ బ్లడ్ బ్యాంకులనుండి పొందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి వెంట జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి. దుర్గాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్లు కిరణ్‌కుమార్, బాలాజీనాయక్, ప్రభాకర్, ఇన్‌ఛార్జి సిఎస్ ఆర్ఎంఒ చెంచయ్య, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

చీమకుర్తి ఆసుపత్రిలో

సెలైన్లూ కరువే..

- పేరుకు 50 పడకలు..
ఉంది 30 మాత్రమే..
- ఏడాదిన్నరగా రోగులకు
అందని 'ఆరోగ్యశ్రీ' భోజనం
- పోస్టుమార్టం గది ఏర్పాటు
ఇప్పటికీ హామీగానే..
- చీమకుర్తి సిహెచ్‌సిలో
అరకొరగా వైద్య సదుపాయాలు



చీమకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో చీమకుర్తి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం బాగా వెనుకబడింది. 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల ఆసుపత్రిగా మారినా నేటికీ పడకల సంఖ్య పెంచలేదు. ఒక వైపు మందుల కొరత, మరోవైపు రోగులకు ఏడాదిన్నరగా భోజన వసతి లేకపోవడం లాంటి సమస్యలు వెంటాడుతున్నాయి. రోగులకు కట్టే సెలైన్లకూ నిధులు లేవు. గర్భిణులకు తప్ప ఇతర ఏ పెషెంట్లకైనా సెలైన్లు బయట కొనుగోలు చేయాల్సిందే.. సమస్యలు తెలిసినా గత ఐదేళ్లుగా పాలకులు, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం వల్ల రోగులకు వసతులు లేక అల్లాడుతున్నారు.

చీమకుర్తి ప్రాంత అవసరాల దృష్ట్యా గతంలో ప్రభుత్వం 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసింది. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల ఆసుపత్రిగా మార్చింది. అయితే పెరిగిన అదనపు పడకలు మాత్రం ఇవ్వలేదు. ఫలితంగా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జ్వరాలు విజృంభించాయి. ఆ సమయంలో మంచాలు లేక రోగులు కిందనే సర్దుకోవాల్సి వచ్చింది. నిత్యం అన్ని విభాగాలకు సంబంధించి 100 నుంచి 200 వరకు ఓపీలు నమోదవుతున్నాయి. ఎక్కువగా జ్వరాల సమస్యలతోనే రోగులు వస్తుంటారు. వారికి వైద్యసేవలు అందించాలన్నా, పడకల కొరతతో ఇబ్బందులు తప్పడం లేదు.

సెలైన్లు కొనడానికీ నిధులు నిల్..

రోగులకు వైద్యం అందించడానికి కొన్ని రకాల మందుల కొరత ఏర్పడింది. కనీసం రోగికి సెలైన్ కట్టాలన్నా.. ఆసుపత్రిలో సెలైన్లు లేవు.. సెలైన్ క్యాన్లు కూడా లేవు. వైద్యం అందించే సమయంలో సెలైన్ కట్టాల్సి వస్తే రోగులు బయటి నుంచి తెచ్చుకోవాల్సిందే.. లేకపోతే బయట ఆసుపత్రులకు వెళ్లాల్సిందే.. కాన్పుల సమయంలో అవసరానికి సెలైన్లు మాత్రమే వైద్యులు అందిస్తున్నారు. కొన్ని రకాల జబ్బులకు మందులు ఆసుపత్రిలో ఉండటం లేదు.

ఏడాదిన్నరగా రోగులకు భోజనం నిల్

గత ఏడాదిన్నరగా ఆరోగ్యశ్రీ ద్వారా రోగులకు అందించే భోజనం, టిఫిన్ అందడం లేదు. ఆరోగ్యశ్రీ కింద టెండర్లు నాలుగు సార్లు వేసినా టెండర్లు వేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఫలితంగా రోగులు ఏడాదిన్నరగా భోజనం బయట నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది.

పోస్టుమార్టం గది ఏర్పాటు వాయిదా..

చీమకుర్తి ప్రాంతంలో గ్రానైట్ గనుల వల్ల వేలాది మంది కార్మికులు వలస రావడంతో రోగుల సంఖ్య పెరిగింది. దానితో పాటు చీమకుర్తి ప్రాంతం రద్దీ ప్రాంతం కావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. ప్రమాదంలో ఎవరైనా మృతిచెందితే పోష్టుమార్టం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించాల్సి వస్తుంది. చీమకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత కొన్నేళ్లుగా పోస్టుమార్టం గది ఏర్పాటు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇప్పటికీ ఆచరణలో పెట్టలేదు.

పై అంతస్తు భవన నిర్మాణం జరిగేనా?

పెరుగుతున్న రోగుల సంఖ్య, ప్రజల అవసరాల దృష్ట్యా ప్రస్తుతమున్న ఆసుపత్రిని విస్తరించాల్సి ఉంది. గతంలో 30 పడకలకు సరిపడా భవనం, వసతులు కల్పించారు. అయితే 50 పడకల ఆసుపత్రికి సరిపడా గదులు లేవు. కొన్ని పోస్టులు ఖాళీగా ఉండగా.. కొందరు డిప్యూటేషన్‌పై ఉద్యోగులు వెళ్లి ఉన్నారు. ఫలితంగా రోగులకు వైద్యసేవలు పూర్తిగా అందడం లేదు. వైద్యుల సంఖ్య పెరిగింది.. రోగుల సంఖ్య పెరిగింది.. వసతుల కల్పన లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చీమకుర్తి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పడకల సంఖ్య పెంచాలని, రోగులకు భోజన వసతి కల్పించాలని, సెలెన్లు, మందుల కొరత లేకుండా ప్రజలు కోరుతున్నారు.

జేసీ అనుమతితో టెండర్లు పిలుస్తాం..

డాక్టర్ సూరిబాబు, ఇన్‌ఛార్జి డిసిహెచ్‌ఎస్, ఒంగోలు



చీమకుర్తి సిహెచ్‌సిలో అదనంగా 20 పడకల కోసం హెడ్‌ఆఫీస్‌కు లెటర్ పెట్టాం. హెడ్‌ఆఫీస్ వాళ్లు టెండర్లకు అనుమతి ఇచ్చిన తర్వాత.. పడకలు వస్తాయి. రోగులకు భోజనం విషయంలో గతంలో డైట్ కాంట్రాక్ట్ నుంచి సింగిల్ టెండర్ మాత్రమే వచ్చింది. నిబంధనల ప్రకారం సింగిల్ టెండర్‌ను అంగీకరించలేం. డిస్ట్రిక్ డైట్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న జేసీ అనుమతి తీసుకొని మళ్లీ టెండర్లు పిలుస్తాం. సెలైన్లు, క్యాన్లు, కొన్ని మందుల లోటు ఉంది. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుంచి రావడం లేదు. బయట నుంచి వాటిని కొనుగోలు చేయాల్సి ఉంది. త్వరలో ఆ సమస్యను పరిష్కరిస్తాం..